

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ


జాతీయ తెలుగుదినపత్రిక



ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 21 | శుక్రవారం 24, ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari


## కిల్లర్ పార్టీతో జాగ్రత్త



### -సీఎం చంద్ర బాబు

విశాఖ పట్నం ఏప్రెల్ 23 : డబ్బు కోసం, ఆస్తుల కోసం సొంత మనుషుల్ని సైతం కడతేర్చే కిల్లర్ పార్టీ అది అని సీఎం చంద్ర బాబు అన్నారు . వివేకా హత్య తరహాలోనే కడపలో దస్తగిరి అనే వ్యక్తిని హత్య చేశారు. జగన్ మోహన్ రెడ్డి మేనమామకు ప్రధాన అనుచరుడు, ఆస్తుల కోసం పెద్ద దస్తగిరిని చంపేశాడు. డ్రైవర్‌ను హత్యచేసి డోర్ డెలివరీ చేసిన వ్యక్తిని ఎమ్మెల్సీగా చేశారు. ఇప్పుడు అతనే సాక్షుల్ని బెదిరించే స్థాయికి వచ్చాడు. ఇలాంటి మోసగాళ్లపై మేం నిరంతరం కన్నేసి ఉంచుతాం అని అన్నారు . అనకాపల్లిలో వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబుమాట్లాడుతూ . రాష్ట్రంలో ఒక పార్టీ నేరాలు, ఘోరాలు చేస్తూ అరాచకాలకు పాల్పడుతోందని, అలాంటి కిల్లర్ పార్టీ విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. మంచి కార్యక్రమాలు, శుభ దినాల్లో కూడా ఇలాంటి దుర్మార్గులను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని, వారి గురించి ప్రజలను అప్రమత్తం చేయాల్సి వస్తోందని ఆయన అన్నారు.

అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో గురువారం రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థకు చెందిన రెండు ప్లాంట్లకు భూమిపూజ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన గత ప్రభుత్వ తీరును, ప్రతిపక్ష నేతల వైఖరిని తీవ్రంగా ఎండగట్టారు.

అధికారంలోకి వస్తే నరికేస్తాం, చంపేస్తాం, పెట్టుబడి దారులను తరిమేస్తాం అని బెదిరించే పార్టీలు మనకెందుకు? రాష్ట్రంలో మంచి జరుగుతుంటే ఆ కిల్లర్ పార్టీకి ఫ్రస్టేషన్ పెరిగిపోతోంది. నాడు ఉత్తరాంధ్రలో ప్రొక్లయినర్లతో కూల్చివేతలు జరిగేవి. నేడు అవే ప్రొక్లయినర్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం. ప్రకృతి వనరులు దోచిన పాలకులకు, వాటిని సంపదగా మార్చే ప్రభుత్వానికి మధ్య తేడాను ప్రజలు గమనించాలి" అని చంద్రబాబు అన్నారు.అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం జెడ్ చింతువలో రూ.5,400 కోట్ల పెట్టుబడితో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఏర్పాటు చేస్తున్న రెండు ప్లాంట్లకు సీఎం చంద్రబాబు భూమిపూజ చేశారు. రూ.4,200 కోట్లతో 6.5 గిగావాట్ల సోలార్ ఇంగాట్-వేఫర్ తయారీ యూనిట్, రూ.1200 కోట్లతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యువబుల్ పవర్ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 2,100 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, "ఉత్తరాంధ్రలో ప్రతిరోజూ పెట్టుబడుల పండుగే. అనకాపల్లి జిల్లా పెట్టుబడులతో అభివృద్ధిని ఆకర్షిస్తోంది. విశాఖ సమీపంలోని అనకాపల్లి మరో రంగారెడ్డి జిల్లాగా తయారవుతుంది. ఎన్డీఏ బ్రాండ్‌తో ఏపీలో తిరిగి విశ్వాసం వచ్చింది. పారిశ్రామిక వేత్తలకు భరోసా కలిగింది. ఈ నెల 28న 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేయబోతున్నాం," అని

2లో

### ఝూల్ మురీ ఘాటు

## టీఎంసీకి తగిలింది

### -పీఎం నరేంద్ర మోడీ



న్యూఢిల్లీ ఏప్రిల్ 23: బంగాల్‌లో రెండో దశ ఎన్నికల వేళ అధికార తృణమూల్ కాంగ్రెస్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను ఇటీవల ఝూల్ మురీ తిన్నానని అయితే ఆ ఘాటు మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. టీఎంసీ చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తూ, మహా జంగిల్ రాజ్?ను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. బంగాల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నదియా జిల్లా కృష్ణానగర్‌లో జరిగిన బహిరంగసభలో పాల్గొన్న ప్రధాని, టీఎంసీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బంగాల్?లో బీజేపీ విజయం సాధిస్తుందని, మే 4న స్వీట్లు పంచుతామని అన్నారు."మీరు శాయశక్తులా కృషి చేసి బంగాల్?లో బీజేపీ - యాన్ డి ఏ విజయ పతాకాన్ని ఎగురవేయాలి. మే 4న బంగాల్‌లో బీజేపీ విజయ సంబరాలు జరుగుతాయి. స్వీట్లతో పాటు ఝాల్‌మురిని కూడా పంపిణీ చేస్తారు. ఈ ఝూల్‌మురి కొందరికి భారీ షాక్ కూడా ఇచ్చింది. నేను ఝూల్‌మురి తిన్నాను, కానీ ఆ 'ఝూల్' (ఘాటు) ుఎీజకి తగిలింది. పదిహేనేళ్ల క్రితం ప్రజలు కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా నిలిచారు. ఈ రోజు వారంతా ుఎీజ 'జంగిల్ రాజ్'కు వ్యతిరేకంగా నిలబడుతున్నారు. అణచివేతకు పాల్పడేవారు, అవినీతిపరులు తప్పక జవాబుదారీగా ఉంటారు. 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్' (అందరితో కలిసి, అందరి వికాసం) మా మంత్రం. కానీ మాత్రం 'ఘుస్‌పైథియోం కా సాత్, ఘుస్‌పైథియోం కా వికాస్' (చొరబాటుదారులతో కలిసి, చొరబాటుదారుల వికాసం) అనే సిద్ధాంతాన్ని నమ్ముతుంది. వారు చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తారు. మే 4 తర్వాత బంగాల్‌లో సుపరిపాలన అమలులోకి వస్తుంది."బంగాల్‌లో ఈసారి బీజేపీ సర్కార్ అధికారం చేపట్టడం ఖాయమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా

2లో

### ఐఏఎస్ అహ్మద్‌బాబుపై

## ఏపీ హైకోర్టు సీరియస్



అమరావతి ఏప్రిల్ 23 : ఐఏఎస్ అధికారి, రాష్ట్ర పన్నుల ప్రధాన కమిషనర్ అహ్మద్ బాబుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాగద్వేషాలు ఉన్న వ్యక్తి ఐఏఎస్ అధికారిగా కొనసాగడానికి వీల్లేదని ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు చేసింది. రాష్ట్ర పన్నుల విభాగం ప్రధాన కమిషనర్‌గా ఉన్న ఆయనపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపిన ధర్మాసనం పరిపాలనలో ఆయన అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా తప్పుబట్టింది. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. రమేష్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయస్థానం ఈ ఘాటు వ్యాఖ్యలు చేసింది. వన్ను వసూళ్లలో అక్రమాలకు పాల్పడుతున్నారని, ఉద్యోగుల పదోన్నతులకు అడ్డుపడుతూ వారిని వేధిస్తున్నారని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన హైకోర్టు "మాకే గనుక

2లో

### కాళేశ్వరం తీర్పుపై

## సుప్రీంకోర్టుకు తెలంగాణ సర్కార్


హైదరాబాద్ ఏప్రిల్ 23 : కాళేశ్వరం ప్రాజెక్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాళేశ్వరం తీర్పును సవాలు చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని టీజీ సర్కార్ నిర్ణయించింది. ఇప్పటికే న్యాయ విభాగంతో చర్చలు పూర్తయ్యాయని, తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

2లో

### యోగి నాయకత్వంలోనే

## ఎన్నికల వెళ్తాం

### -బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్



న్యూఢిల్లీ ఏప్రిల్ 23: వచ్చే ఏడాది జరగనున్న ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరు అనే ప్రశ్నకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పష్టమైన సమాధానం ఇచ్చారు. యోగి నాయకత్వంలోనే ఎన్నికల రణక్షేత్రంలోకి వెళతామని ఆయన స్పష్టం చేశారు. "యూపీలో యోగి ఆదిత్యనాథే మా ముఖచిత్రం. ప్రస్తుతం ఆయన నాయకత్వంలోనే ప్రభుత్వం నడుస్తోంది. వచ్చే ఎన్నికల్లోనూ ఆయనే మా సారథి" అని అన్నారు.హౌ 2017, 2022 విజయాల తర్వాత 2027లో కూడా ఘనవిజయం సాధించి యూపీలో బీజేపీ హ్యాట్రిక్ సృష్టిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు నేరాలకు నిలయంగా ఉన్న యూపీ, ఇప్పుడు ఎక్స్‌ప్రెస్ వేలు, శాంతిభద్రతలు,

2లో



### ఆర్టీసీతో పెట్టుకుంటే కేసీఆర్ గతే

## కాంగ్రెస్‌కు పడుతుంది

### --ఈటల

హైదరాబాద్ ఏప్రిల్ 23: 'ఆర్టీసీతో పెట్టుకున్నోళ్లు బాగుపడిన దాఖలాలు లేవు. కేసీఆర్ పరిస్థితి ఏమైందో అందరికీ తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తప్పిదం చేయొద్దు. తక్షణమే ఐకాస ప్రతినిధులతో చర్చించి వారి సమస్యలను పరిష్కరించాలి' అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆర్టీసీ ఐకాస ఛైర్మన్ ఈదురు వెంకన్న ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ఎంపీ ఈటల రాజేందర్, బీసీ ఐకాస ఛైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసి మద్దతు ప్రకటించాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించింది. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. "రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆర్టీసీ కార్మికులు పోషించిన పాత్ర తెలంగాణ సమాజం ఎప్పటికీ మరిచిపోదు. ఉమ్మడి రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని పోరాటం చేస్తే.. అప్పటి ప్రభుత్వం ప్రతిపాదనలు చేసినా అమలు కాలేదు. స్వరాష్ట్రంలో అయినా న్యాయం జరుగుతుందనుకుంటే ఇక్కడా

2లో

# కూటమి ప్రభుత్వం ఉద్యోగులను దగాచేసింది

## - ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి



నెల్లూరు ఏప్రిల్ 23 (ప్రజా సీమ): కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు మాయ మాటలు చెప్పి.. ఈరోజు వారిని నిలువునా దగా చేసిందని కూటమి ప్రభుత్వ విధానాలపై.. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మండిపడ్డరు నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాత్రికేయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. మేము అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులకు..అన్ని విధాల మేలు చేస్తామని..చెప్పి ఈ రోజు కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని చేయకుండా వారిని గాలికొదిలేసిందన్నారు. ఉద్యోగులకు రావాల్సిన.. ఫైనాన్షియల్ బెనిఫిట్స్ అన్ని ఇస్తామని నమ్మించి, వంచించి ఈరోజు.. ప్రభుత్వం వారి గొంతు కోసిందన్నారు. ఈరోజు ఉద్యోగులకు సంబంధించి ఏ ఒక్క హామీ కూడా అమలు చేయకుండా.. ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఇందుకు సంబంధించి నిన్నటి రోజున ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చిన కథనం చూస్తుంటే ఈరోజు ఉద్యోగులంతా ఉలిక్కిపడే పరిస్థితి నెలకొందన్నారు. ఈరోజు చంద్రబాబు నాయుడు ప్రజా వ్యతిరేక విధానాలను.. అమలు చేసేందుకు.. మొదట తనకు సంబంధించిన ఎల్లో మీడియాకు లీకులిచ్చి ప్రజల్లోకి తీసుకెళ్తుండడం ఆనవాయితీగా జరుగుతుందన్నారు. ఇలా ఎల్లో మీడియాలో ప్రజా వ్యతిరేక వార్తలు రాయించి అనంతరం దీనిని చంద్రబాబు నాయుడు అమలు చేయడం గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో చూసాం...ప్రస్తుతం కూడా చూస్తున్నాం. నిన్నటి రోజున చంద్రబాబు నాయుడి భావాలను.. ఆంధ్రజ్యోతి పత్రిక ఏ పి.. హెచ్ పి అని ప్రచురించి.. ఆంధ్రప్రదేశ్ మరో హిమాచల్ ప్రదేశ్ లా మారబోతుంది.. అనే కథనాన్ని ప్రచురించడం ప్రజలందరూ చూశారన్నారు. ఉద్యోగుల జీతాలు తగ్గించిన హిమాచల్ ప్రదేశ్..ఆర్థికంగా మనము అంతంత మాత్రమే అని . ఏపీలో ఉద్యోగుల జీతాలు పెన్షన్లు వ్యయం ఎక్కువగా ఉంది.. ఇలా అయితే మనది హిమాచల్ ప్రదేశ్ పరిస్థితే అవుతుంది అని . ఇలా అయితే ప్రభుత్వ ఆదాయం.. ఉద్యోగుల జీతాలకే సరిపోతుంది అని అన్నారు ఉద్యోగుల జీతాలను తగ్గిస్తామని ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం పేర్కొంది.. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇదే పరిస్థితి తలెత్తే అవకాశం ఉందని..ఆంధ్రజ్యోతి పత్రిక కథనాలు ప్రచురించి ప్రభుత్వ ఉద్యోగుల పట్ల దుర్మార్గ వైఖరి అవలంబిస్తుందన్నారు. ఇది ప్రభుత్వ ఉద్యోగులపై.. అతి పెద్ద కుట్ర అని చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో.. నో వర్క్ అయినప్పటికీ ఒకటో తేదీని ఉద్యోగులకు జీతాలు ఇచ్చిన.. ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని పేర్కొన్నారు. అన్ని ఇబ్బందుల్లో కూడా ఉద్యోగులకు పిఆర్సి ని జగన్మోహన్ రెడ్డి అమలు చేశారని గుర్తు చేశారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇలా అన్ని రంగాల్లో కూడా ప్రమోషన్స్ కల్పించి.. ఉద్యోగులకు సహాయ సహకారాలు అందించామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లయినప్పటికీ.. ఉద్యోగులకు ఒక్కటంటే ఒక్క..హామీని కూడా నెరవేర్చలేదన్నారు. చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ బిజెపి.. ముగ్గురు కలిసి ఇచ్చిన మేనిఫెస్టోను ఆరోజు ప్రజలు, ఉద్యోగులందరూ నమ్మారని అన్నారు.ఒకసారి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోని పరిశీలిస్తే.. సిపిఎస్, జిపిఎస్ కంటే ఓ పి ఎస్ కు దగ్గరగా మెరుగైన.. పెన్షన్ విధానాన్ని తీసుకువస్తామని పేర్కొనడం జరిగింది. అలాగే ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి ని అమలు చేస్తామని చెప్పారు. ఈరోజుటికి కనీసం పిఆర్సి కమిషన్ కూడా వేయలేదన్నారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే ఒక మంచి ఐ ఆర్ ను ఉద్యోగులకు ప్రకటిస్తామని చెప్పారు.. దాని ఊసేలేదన్నారు.తక్కువ జీతాలు ఉండే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు వర్తింప చేస్తామని చెప్పి.. ఈరోజుటికి దాని గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వాలంటీర్ల జీతాలను ఐదు వేల నుంచి పదివేలకు పెంచుతామని అని అన్నారు అంగన్ వాడి లకు గ్రాటిటీ అమలు.. ఆశా వర్కర్లకు కనీస వేతనం.. అమలు చేస్తామని చెప్పి.. వారికి మొండి చేయి చూపారన్నారు. ఇలా కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చి ఈరోజు ఒక్క హామీ కూడా అమలు చేయకపోవడం.. ఉద్యోగుల పట్ల వారు అవలంబిస్తున్న దుర్మార్గ వైఖరికి నిదర్శనం అన్నారు. ఈ రోజు ఉద్యోగులకు సంబంధించి.. 35 వేల కోట్ల రూపాయల బకాయిలు.. పేరుకుపోయి ఉంటే.. అవి కూడా చెల్లించని పరిస్థితి నెలకొందన్నారు. ఇలా ప్రభుత్వ ఉద్యోగులను కూటమి.. పార్టీలు అన్ని విధాల మోసం చేశాయన్నారు. ఈరోజు ఎల్లో మీడియా పత్రికలో..కూటమి ప్రభుత్వం అసత్య కథనాలు ప్రచురింపజేసి.. ఉద్యోగులు మా జీతాలు పెంచండి అని అడగకుండా వారిని మానసికంగా.. తయారు చేసి వారి పట్ల దుర్మార్గంగా వ్యవహరించడమేనన్నారు. ఇది ప్రభుత్వ ఉద్యోగులను బ్లాక్ మెయిల్ చేయడమేనన్నారు. ప్రభుత్వం పిఆర్సి, ఐఆర్ ఇస్తుందని.. ఎదురు చూస్తుంటే.. ఈరోజు ఉద్యోగులకు ఉన్న జీతాలను తగ్గించాలని ప్రభుత్వం ఆలోచించడం దుర్మార్గమన్నారు. ఈరోజు ఉద్యోగులు వారి హక్కుల కోసం.. సమ్మె చేసేందుకు సిద్ధమవుతుంటే.. ప్రభుత్వం ఎల్లో మీడియా లో ఈ విధమైన కథనాలు ప్రచురింపజేసి.. వారిని భయపెట్టాలని చూడడం.. ఉద్యోగులు ఎన్నటికీ సహించరన్నారు. ఇలా ఉద్యోగులను అణిచివేయాలనే ప్రయత్నంలోనే.. మొన్న ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాకర్ల వెంకట్రామిరెడ్డిని అన్యాయంగా, దుర్మార్గంగా ఉద్యోగం నుంచి తొలగించడం అనైతిక చర్య అన్నారు.ఉద్యోగులు ఎవరు వారి హక్కుల గురించి మాట్లాడకూడదు అనే.. ఒక దుర్మార్గ వైఖరితోనే ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వం పై మండిపడ్డారు.ఆరోజు రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డి .. ప్రజలకు అండగా నిలవడమే కాకుండా ఉద్యోగులకు కూడా.. అన్ని రకాల బెనిఫిట్స్ అమలు చేశారని తెలిపారు. ఇలా అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి 5 సంవత్సరాలలో చేసిన అప్పు.. 3 లక్షల 32 వేల కోట్లు కాగా.. కూటమి ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే.. 3,లక్షల 56 వేల ,560 కోట్ల రూపాయలను అప్పు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం .. అధిక వడ్డీ 7.81 రేట్ ఆఫ్ పర్సెంట్ తో అప్పులు చేస్తు.. రాష్ట్రాన్ని దివాలా తీసే పరిస్థితి తీసుకొస్తుందన్నారు. ఇలా అప్పులు చేసిన కోట్ల రూపాయల సొమ్మును కూటమి నేతలు దోచుకుంటూ.. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మారుస్తున్నారని అన్నారు. అలాగే అమరావతిలో 55 వేల కోట్ల రూపాయలతో పనులు ప్రారంభిస్తున్నామని చెప్పి. టెండర్లు పిలిచి వారందరికీ మొబలైజేషన్ ఫండ్స్ కింద..10% అంటే 5500 కోట్ల రూపాయలను మంజూరు చేసి.. 8 శాతం కమిషన్ తీసుకుంటున్నారని.. 4400 కోట్ల రూపాయలను కమిషన్ల రూపంలో దండుకుంటున్నారని అన్నారు. ఈరోజు రాష్ట్రంలో అభివృద్ధి కుంటుబడిపోయిందని.. ఎక్కడ పేదవారికి పనులు లేక ఇబ్బందులు పడుతూ.. నానా అగచాట్లు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితుల్లో కూడా సీఎం డిప్యూటీ సీఎం.. ప్రత్యేక హెలికాప్టర్లలో..తిరుగుతూ.. ప్రభుత్వ సొమ్మును దుబారా చేస్తున్నారని.. మండిపడ్డారు.

యోగడేకు 300 కోట్ల రూపాయలు ఖర్చు చేసి.. ప్రజా సొమ్మును దుర్వినియోగం చేశారని అన్నారు. ఈరోజు ప్రభుత్వం ఉద్యోగుల పట్ల అనుసరిస్తున్న..దుర్మార్గ వైఖరిని ఉద్యోగులందరూ ఏకతాటిపై కొచ్చి ప్రశ్నించాలని. చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## విద్యార్థులను ఇబ్బంది పెట్టొద్దు --యం యల్ ఏ సునీల్ కుమార్



గూడూరు ఏప్రిల్ 23 (ప్రజా సీమ): రీయింబర్స్మెంట్ పడని విద్యార్థులను ఇబ్బంది పెట్టకూడదని ప్రిన్సిపాల్ కి ప్రభుత్వం చెలించిన వెంటనే విద్యార్థులు ఫీజు ను కళాశాలకు చెల్లించాలని విద్యార్థులకు గూడూరు యం ఎల్ ఏ సునీల్ కుమార్ అన్నారు ఇటీవల పత్రికలలో యస్ కె ఆర్ ప్రభుత్వం కళాశాల పై వస్తున్న వార్తలపై ప్రిన్సిపాల్ విద్యార్థులతో క్యాంప్ కార్యాలయం నందు సమావేశం నిర్వహించి సమన్వయం యం ఎల్ ఏ సునీల్ కుమార్ చేసారు . ఈసందర్బంగా అయన మాట్లాడుతూ యస్ కె ఆర్ కళాశాలకు ఎంతో చరిత్ర ఉందని అక్కడ చదువుకుని ఎంతో మంది ఇతర దేశాలలో, మరియు అందరూ ఉన్నత స్థితిలో ఉన్నామని అన్నారు.నేను ఛైర్మెన్ గా కళాశాల నందు పనిచేశానని, ఇప్పటికి కాలేజ్ అభివృద్ధికి కృషిచేస్తున్నానని అన్నారు.ఇటీవల పత్రికలలో వచ్చిన వార్తలపై కొంచెం ఇబ్బందికరంగా అనిపించి వారిని పిలిపించి మాట్లాడానని అన్నారు.చిన్న సమస్యల వలన పత్రికలలో ప్రచురించారు అని చదువుకునే విద్యార్థులను ఫీజు లు కట్టలేదని ఇబ్బంది పెట్టకూడదని ప్రిన్సిపాల్ ఫీజు రీయింబర్స్మెంట్ పడిన విద్యార్థులు కాలేజ్ కి చెల్లించాలని అన్నారు.. త్వరలో కాలేజ్ నందు సిబ్బందితో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి కాలేజ్ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై సమావేశం ఏర్పాటు చేస్తానని అన్నారు.

## ఐఏఎస్ అహ్మద్‌బాబుపై ఏపీ హైకోర్టు సీరియస్

అధికారం ఉంటే ఈ క్షణమే అహ్మద్ బాబును సస్పెండ్ చేసేవాళ్లం" అని పేర్కొంది. పదోన్నతుల ఫైళ్లను తొక్కేస్తారా: బీపీసీ సమావేశం నిర్వహించినా పదోన్నతులు కల్పించకుండా ఏడాది పొడవునా ఫైళ్లను తన వద్దే అట్టిపెట్టుకోవడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉద్యోగుల జీవితాలతో ఆడుకుంటారా చట్టం అన్నా, కోర్టు ఉత్తర్వులు అన్నా మీకు అహ్మద్? బాబుకు గౌరవం లేదా అని ప్రశ్నించింది. పన్నుల వసూల్లో ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూర్చారని ఆరోపణలు ఆయనపై ఉన్నాయని ఈ నేపథ్యంలో దీనిపై సమగ్ర విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతామని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆధారాలు ఉంటే సదరు అధికారిని డిస్మిస్ చేయాలని ఆదేశాలు ఇస్తామని హైకోర్టు హెచ్చరించింది.అహ్మద్ బాబు ఇలా ఇష్టారీతిన వ్యవహరిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన కార్యదర్శి ఏం చేస్తున్నారని న్యాయస్థానం సూటిగా ప్రశ్నించింది. ఇన్ని ఆరోపణలు వస్తున్నా ఆయన్ను ఇంకా అదే కీలక పోస్టులో ఎలా కొనసాగిస్తున్నారని ఇలాంటి అధికారులను వెంటనే 'లూప్ లైన్'లోకి పంపాలని కోర్టు అభిప్రాయపడింది. పిటిషనర్ వినతిపై సీఎస్ ఏం చర్యలు తీసుకున్నారో తమ ముందు ఉంచాలని అడ్వొకేట్ జనరల్?కు న్యాయస్థానం సూచించింది. తదుపరి విచారణను ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది.

## ఆర్టీసీతో పెట్టుకుంటే కేసీఆర్ గతే కాంగ్రెస్‌కు పడుతుంది

మొండిచేయి చూపించారు. 2023లో ఆనాటి ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ జీవోను విడుదల చేసింది. ఆ తర్వాత వచ్చిన కాంగ్రెస్ సర్కారు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారని భావించారు. అది జరగక పోవడంతో ఆర్టీసీ కార్మికులు సమ్మె బాటపట్టారు. తెలంగాణ వచ్చినప్పుడు ఆర్టీసీలో 60 వేల మంది ఉద్యోగులు ఉంటే.. ఇప్పుడా సంఖ్య 38 వేలకు చేరుకుంది. మరో అయిదేళ్లలో ఆర్టీసీ ఉద్యోగులందరినీ బయటకు పంపించి ప్రైవేటుపరం చేస్తారు. ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ నడిపించాలి. ప్రభుత్వం చేస్తున్న పిచ్చిపనుల వల్ల ఆర్టీసీ అప్పులపాలైంది. రెండు పీఆర్సీలను వెంటనే విడుదల చేయాలి. ఆనాడు కేసీఆర్ కూడా సంఘాలు ఎందుకు? సమ్మెలు ఎందుకు? అని ఆర్టీసీ గురించి మాట్లాడారు. ఆనాడు కేసీఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ.. ఈ రోజు అదే పని చేస్తోంది" అని ఎంపీ ఈటల అన్నారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికులపై యాజమాన్యం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. సమ్మెకు బీసీల సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు.

## కాళేశ్వరం తీర్పుపై సుప్రీంకోర్టుకు తెలంగాణ సర్కార్

ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై న్యాయస్థానంలో పూర్తి వివరాలు సమర్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లోనూ, పాలనా వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించిన సంగతి తెలిసిందే.

కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్, మాజీ ఐఏఎస్ ఎస్కే జోషిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాకుండా, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణలో పలు నిబంధనలు పాటించలేదని హైకోర్టు అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో కమిషన్ నివేదిక ఆధారంగా ముందస్తు చర్యలు చేపట్టరాదని స్పష్టం చేసింది.

## యోగి నాయకత్వంలోనే ఎన్నికల వెళ్తాం

పారిశ్రామికాభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని పేర్కొన్నారు. మోదీ-యోగి 'డబుల్ ఇంజిన్' సర్కార్ చేసిన పనులే తమకు వచ్చే ఎన్నికల్లో ఓట్లు తెస్తాయని చెప్పారు. మరోవైపు, అఖిలేశ్ యాదవ్ సారథ్యంలోని సమాజ్‌వాదీ పార్టీ ఇప్పటికే 'మిషన్ 2027' పేరుతో ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ నేపథ్యంలో బీజేపీ ముందస్తుగానే తన సేనానిని ప్రకటించి వ్యూహాత్మకంగా అడుగు వేసింది.

## కిల్లర్ పార్టీతో జాగ్రత్త

వెల్లడించారు.రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు తగ్గించడమే కాకుండా, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తితో జాతి నిర్మాణానికి పాటుపడుతున్నామని చంద్రబాబు తెలిపారు. "ఏపీలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకుంటే, ఇప్పటికే 90 గిగావాట్ల పనులు ప్రారంభమయ్యాయి. రూ.5.95 లక్షల కోట్ల పెట్టుబడులు ఈ రంగంలోకి వచ్చాయి. భవిష్యత్తులో ఆర్టీసీ బస్సులన్నీ ఈవీ బస్సులే ఉంటాయి. 40 లక్షల ఇళ్లకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పత్తి అంటే జాతి నిర్మాణమే" అని సీఎం వివరించారు.గత ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని పూర్తిగా ధ్వంసం చేసిందని, ఆ తప్పులను తాము సరిదిద్దుతున్నామని చంద్రబాబు స్పష్టం చేశారు. "2019-24 మధ్య పీపీఏలు రద్దు చేసి, అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి వ్యవస్థను నాశనం చేశారు. ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం మోపారు. మేము చరిత్రలో తొలిసారిగా ట్రూ డౌన్ అమలు చేశాం. రూ.15,795 కోట్ల ఛార్జీల భారాన్ని ప్రభుత్వమే భరిస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని మరోసారి స్పష్టం చేస్తున్నా" అని అన్నారు.రాజధాని అమరావతి నిర్మాణంతో రాష్ట్ర దశ, దిశ మారుతుందని, గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని సీఎం పునరుద్ఘాటించారు. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా మూడు రీజియన్లుగా రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధించి, 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్' నిర్మించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఛైర్మన్ సుమంత్ సిన్హా, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఝూల్ మురీ ఘాటు టీఎంసీకి తగిలింది

వ్యక్తంచేశారు. ఈసారి అనేక జిల్లాల్లో టీఎంసీ ఖాతా కూడా తెరవబోదని జోస్యం చెప్పారు. చొరబాటుదారులకు మద్దతిస్తున్న టి యం సి ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. బీజేపీ అధికారం చేపట్టాక సి ఏ ఏ కింద పౌరసత్వం మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేస్తుందన్నారు. శరణార్థులందరికీ భారత పౌరుల మాదిరిగా పౌరసత్వ పత్రాలు మంజూరు చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. మతువా, నమశూద్ర వర్గాలకు రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు."మతువా, నమశూద్ర, శరణార్థి కుటుంబాలు కి భయపడాల్సిన అవసరం లేదని హామీ ఇవ్వడానికి నేను వచ్చాను. ఎవరూ మీకు హాని కలిగించలేరు. ఆశ్రయం కోరుతూ భారతదేశానికి వచ్చిన వారందరికీ మోదీ అండగా నిలుస్తారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కింద పౌరసత్వం మంజూరు చేసే ప్రక్రియ వేగవంతం చేస్తాం. ప్రతి భారతీయ పౌరుడికి లభించే ప్రతి హక్కు, ప్రయోజనం మీకు కూడా లభిస్తుంది. ఇదే మోదీ ఇస్తున్న హామీ.మోదీ ఒకజిల్లా ఒకఉత్పత్తి పేరుతో లోకల్‌ను వోకల్‌గా, వోకల్‌ను గ్లోబల్‌గా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అదే టీఎంసీ ప్రభుత్వం మొత్తం బంగాల్‌లో ఈ 15ఏళ్లలో ఒకే పనిచేసింది. ఒక జిల్లా, ఒక సిండికేట్. ఈ సిండికేట్‌ను వ్యాపారులు ఏర్పాటుచేస్తారు. ఈ సిండికేట్ ద్వారా బంగాల్‌ను లూటీ చేస్తారు." అని ప్రధాని మోదీ అన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# విద్యా సంపద ప్రధానమైనది

## - డా.తులసిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:సంపదలలే కల్లా విద్యా సంపద ప్రధానమైనదని, ఆ సంపదను తమ బిడ్డలకు అందించాల్సిన బాధ్యత వారిపై ఉందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక నారాయణ విద్యా సంస్థల్లో కాన్వకేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తులసిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విధ్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే క్రమశిక్షణ, నైతిక విలువలు, సంస్కారవంతమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మానవ జీవితంలో విధ్యార్థి దశ స్వర్ణ యుగం లాంటిదని, ఆ దశను ఏ విధ్యార్థి అయితే సద్వినియోగం చేసుకుంటాడో, కచ్చితంగా తన జీవితంలో రానిస్తాడని ఉద్భోవించారు. వేసవి సెలవుల్లో విధ్యార్థులు తమ సమయాన్ని వృధా చేయకుండా ప్రకృతి నుండి విద్యను అభ్యసించాలని ప్రేరేపించారు. సూర్య, చంద్రుల్లు, నక్షత్రాలు, ఆకాశం, భూమి, జంతు, పక్షుళ్ల ఇలా ఎన్నో ప్రకృతిలో ప్రతి ఒక్కటి ఒక ఉపాధ్యాయునితో సమానమన్నారు. వీటి నుండి ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చన్నారు. ఎంఇఓ వెంకట్రామిరెడ్డి, కరస్పాండెంట్ నారాయణ రెడ్డి, నాయకులు ఉత్తన్న, రవీంద్రారెడ్డి, వినయ్, విజయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శాంతినికేతన్ హై స్కూల్లో అట్టహాసంగా గ్రాడ్యుయేషన్ డే



పుల్లంపేట, (ప్రజాసీమ న్యూస్): తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట మండల కేంద్రంలో ఉన్న శ్రీ శాంతినికేతన్ హై స్కూల్లో విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఘనంగా పట్టభద్రుల సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు సాంప్రదాయ గౌన్లు, క్యాపులు ధరించి స్టేజ్‌పై పట్టాలను అందుకుంటూ ఆనందోత్సాహాలతో మెరిశారు. ఈ దృశ్యాలు తల్లిదండ్రుల్లో గర్వాన్ని కలిగించి కార్యక్రమాన్ని మరింత శోభాయమానంగా నిలిపాయి. ఈ సందర్భంగా శ్రీ శాంతినికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ, విద్యార్థులకు వేసవి సెలవులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా నీటి గుంటలు, ప్రవాహాలు వంటి ప్రమాదకర ప్రదేశాలకు వెళ్లేటప్పుడు తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరి అని తెలిపారు. అలాగే సెల్‌ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండి పుస్తక పఠనంపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు అనుసరించాల్సిన మార్గదర్శకాలను కూడా వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు వివిధ వేషధారణలతో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ వేడుకలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన అన్నమయ్య జిల్లా స్కౌట్ ఆణిముత్యం



పెద్దమండ్యం (ప్రజా సీమ) : పెద్దమండ్యం మండలం వెలిగల్లు ప్రభుత్వ పాఠశాలకు చెందిన స్కౌట్ విద్యార్థి బి. శైలేష్ గౌడ్ (2వ తరగతి) జాతీయ స్థాయిలో నిర్వహించిన స్పెల్ బీ పోటీలలో ద్వితీయ స్థానం సాధించి రజత పతకం గెలుచుకున్నాడు. ఈ విషయాన్ని స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి గురువారం వెల్లడించారు. ఈ నెల 22న ముంబైలో నిర్వహించిన వర్ల్డ్ పవర్ ఛాంపియన్ షిప్ స్పెల్ బీ ఫైనల్స్‌లో దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతుల మధ్య పోటీ పడి శైలేష్ ఈ ఘన విజయం సాధించడం గర్వకారణమని తెలిపారు. మారుమూల గ్రామం నుంచి వెళ్లి దేశంలోని ప్రతిభావంతులతో పోటీ పడి, అన్నమయ్య జిల్లా ఖ్యాతిని దేశ ఆర్థిక రాజధాని ముంబైలో చాటిన శైలేష్‌ను జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ కే. సుబ్రహ్మణ్యం అభినందించారు. అలాగే అతడిని విజేతగా తీర్చిదిద్దిన స్కౌట్ మాస్టర్ మధుకర్ రెడ్డిని కూడా ప్రశంసించారు.

# మదనపల్లెలో భగీరధ మహర్షి జయంతి ఉత్సవాలు


## - హాజరైన జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి పి.తేజేస్విని



మదనపల్లె (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిత అధికారిణి పి. తేజేస్విని అధ్యక్షతన,రాజంపేట పార్లమెంట్ సగర సాధికారిత కన్వీనర్ తాళ్ళపాక వేణుగోపాల్,సగర సంఘం సభ్యులు కిరణ్ కుమార్,ఉమ్మడి జిల్లా సగర సంఘం అధ్యక్షులు కట్ట గంగులప్ప,సోషల్ మీడియా కన్వీనర్ కట్ట హరినాథ్,అసెంబ్లీ సాధికారిత మెంబర్ యం.లక్ష్మీనారాయణ,చెన్న కేశవులు,సగర సంఘం సభ్యులు,ఆదినారాయణ,సగర సంఘ సభ్యులు మరియు బి.సి.సంఘ నాయకులు శ్రీశ్రీశ్రీ భగీరధ మహర్షి జయంతి ఉత్సవాలను జయప్రదం చేశారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

## - భాకరాపేట శ్రీశ్రీశ్రీ భవాని శంకర దేవస్థానం నందు ప్రధమ వార్షికోత్సవం





సిద్ధవటం ( ప్రజా సీమ ) :భాకరాపేట శ్రీ శ్రీ శ్రీ భవాని శంకర్ వారి దేవస్థానం నందు ప్రధమ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది శివాలయం నందు గురువారం ఉదయం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు కళ్యాణం కార్యక్రమం చేయడం జరిగిందని శివపార్వతుల కళ్యాణం తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శివపార్వతుల కళ్యాణం తిలకించి భక్తులు శివాలయంలో టెంకాయల సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని దేవస్థానం కమిటీ సభ్యులు తెలిపారు

# పుణ్యక్షేత్రాల సందర్శన,విహార యాత్రలో సీనియర్ సిటిజన్స్

## - పాల్గొన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ దంపతులు





మదనపల్లె (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలో జరిగింది. ఈ సమావేశం ముగిసిన అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ విహార యాత్రకు వెళ్లి పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడం జరిగింది. ఇందులో భాగంగా తొలుత అంతర్వేదిలో నరసింహస్వామి పుణ్యక్షేత్రాన్ని మోటార్ బోటులో ఉదయం ఎనిమిది గంటలకు బయలుదేరి మధ్యాహ్నం మూడు గంటలకు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ,రాష్ట్ర ప్రివిలేజ్ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి,సత్యసాయి జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి,అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకటరమణ,గోవిందరాజులు అలాగే వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఈ విహారయాత్రలో పాల్గొని లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. బోటులో ప్రయాణిస్తూ గోదావరి నది మరియు పశ్చిమ అరేబియా సముద్రం ద్వారా అంతర్వేది చేరుకున్నట్లు తెలిపారు. లక్ష్మీ నరసింహా స్వామిని దర్శించుకుని తిరిగి మోటార్ బోటులో గోదావరి నదిలో ప్రయాణాన్ని ఆస్వాదించారు. తిరిగి నర్సాపూర్ చేరుకున్న తరువాత పాలకొల్లులో శ్రీరామ లింగేశ్వర స్వామిని,సోమేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. తదనంతరం భీమేశ్వరానికి వెళ్లి భీమేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అదేవిధంగా భీమవరంలో మామూలమ్మ,భీమేశ్వర స్వామిని దర్శించుకున్నారు. శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం,పంచారామ క్షేత్రం, 120 అడుగుల ఎత్తు ఉన్న భారీ గోపురము నీడ ఎటువైపున పడదనే విషయాన్ని తెలుసుకుని ఆసక్తి ని కనబర్చడంతోపాటు ఇది ప్రపంచంలోనే ఒక అద్భుతమని వారు పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఉన్న ఈ దేవాలయాన్ని తాము దర్శించు కోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సీనియర్ సిటిజన్లుగా తాము పుణ్యక్షేత్రాలు ఆధ్యాత్మిక వాతావరణంలో దర్శించుకోవడం మర్చిపోలేని జ్ఞాపకంగా మిగిలిపోతాయని పేర్కొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణ,సామాజిక స్పృహని పెంపొందించుకోవాలి

## - కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి సూచనలు

## - వైభవంగా శ్రీ శారద హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు

## - అబ్బురపరిచిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు







మదనపల్లె (ప్రజా సీమ) : విద్యార్థులకు విలువలతో కూడిన విద్యాబోధనతోపాటు వారిలో క్రమశిక్షణ,సామాజిక స్పృహని పెంపొందించాలని కురవంక మాజీ సర్పంచ్ పసుపులేటి చలపతి సూచించారు. గురువారం కురవంకలోని శ్రీ శారద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పసుపులేటి చలపతి హాజరు కాగా బివైఎస్ వ్యవస్థాపకులు పునీత్ కుమార్,నాగరాజ తదితరులు విచ్చేశారు. ముందుగా అతిథులకు పాఠశాల కరస్పాండెంట్ వి.సి రాయుడు, ప్రిన్సిపాల్ వి.స్వప్నలు ఘనస్వాగతం పలికారు. అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను చక్కగా అవగాహన చేసుకుని,తల్లిదండ్రుల సూచనలు, సలహాలు పాటించి తద్వారా ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యార్థులు ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మొబైల్ ఫోన్లు,సోషల్ మీడియా,చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. శ్రీ శారద ఇంగ్లీష్ మీడియం పాఠశాల అభివృద్ధిపథంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు. అనంతరం కరస్పాండెంట్ విసి రాయుడు మాట్లాడుతూ మా పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు క్రీడలు,దేశభక్తి,యోగా,క్రమశిక్షణ వంటి అంశాలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే అద్భుత ఫలితాలు సాధించవచ్చునన్నారు. సీనియర్ విద్యార్థులు,జూనియర్ విద్యార్థులు స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు,కృషి చేస్తున్న ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా విద్యార్థినీ,విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్శిటీ విద్యార్థులచే ఇండస్ట్రీ విజిట్

## - మదర్ సన్ ఆటోమోటివ్ ఇండస్ట్రీ సందర్శన




కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఈసిఈ,ఈఈఈ,సివిల్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థుల కోసం పరిశ్రమలపై ప్రాక్టికల్ అవగాహన కల్పించేందుకు గురువారం తమిళనాడులోని మదర్ సన్ ఆటోమోటివ్ ఇండస్ట్రీకు పరిశ్రమ సందర్శన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్శనలో విద్యార్థులు ఆటోమోటివ్ తయారీ ప్రక్రియలు,ఆధునిక యంత్రాంగం,నాణ్యత నియంత్రణ పద్ధతులు మరియు భద్రతా ప్రమాణాల గురించి సమగ్ర అవగాహన పొందారు. పరిశ్రమ నిపుణులు ఉత్పత్తి దశలు,ఆటోమేషన్ వినియోగం,ఎలక్ట్రానిక్స్ పాత్ర వంటి అంశాలను వివరంగా తెలియజేసి,నూతన సాంకేతికతలు మరియు భవిష్యత్ అవకాశాలపై మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న సిద్దాంత జ్ఞానాన్ని ప్రాక్టికల్ ప్రపంచంతో అనుసంధానించుకునే అవకాశం పొందగా,పరిశ్రమ వాతావరణాన్ని ప్రత్యక్షంగా అనుభవించడం ద్వారా వారి సాంకేతిక నైపుణ్యాలు,పరిశీలన సామర్థ్యం మరియు కెరీర్‌పై అవగాహన మరింత పెరిగింది. ఈ పరిశ్రమ సందర్శనలో అసిస్టెంట్ ప్రొఫెసర్ సాయి అనూష,డాక్టర్ త్రినాథ్,అధ్యాపక బృందం మరియు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించాలి


## - ఐసిడిఎస్ సూపర్వైజర్ డా.స్వర్ణలత - ముగిసిన పోషణ్ పక్వాడ పక్షోత్సవాలు




వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: రెండేళ్ల వయసులో పిల్లల మెదడు 80 శాతం వేర అభివృద్ధి చెందుతుందని, ఆ వయసులో ఉన్న పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించాలని కోరారు. గురువారం స్థానిక అమ్మవారిశాల వీధి అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ పక్షోత్సవాలు ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా ఆమె పాల్గొని అంగన్వాడీ లబ్ధిదారులకు, గర్భిణీ, బాలింతలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. గర్భిణీ, బాలింత మహిళలు తమ పిల్లలను రక్తహీనత బారిన పడకుండా ఉండేందుకు సమతుల్య ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని వెల్లడించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో లభించే అన్ని సదుపాయాలు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పాత పద్ధతిలోనే రెన్యూవల్ చేయాలి

## - వైసిపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మస్తాన్ రెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: పంట, బంగారు రుణాలపై పాత పద్ధతిలోనే రెన్యూవల్ చేయాలని ఎస్బిఐ మేనేజర్ ని వైసిపి రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మస్తాన్ రెడ్డి కోరారు. గురువారం రైతుల అభ్యర్థన మేరకు ఆ విషయాన్ని స్థానిక ఎస్బిఐ మేనేజర్, ఫీల్డ్ అసిస్టెంట్ మేనేజర్ ల దృష్టి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన వారు పంట రుణాలు దాదాపు 4900 వరకు ఉన్నాయని, రెన్యూవల్ చేసేందుకు సొసైటీ బ్యాంక్ లో ఉన్న క్రాప్ లోన్ లను క్లోజ్ చేసి రావాలని రైతులను సూచించారు. అలాగే బంగారు రుణాలపై అసలు వడ్డీ కట్టాలని ఎస్బిఐ సిబ్బంది తెలపగా.. ఆ విషయాన్ని కూడా మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసినట్లు మస్తాన్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకుడు రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికుల సమస్యలపై సమీక్ష సమావేశం



పీలేరు(ప్రజా సీమ) : పీలేరు పట్టణ ప్రాంతీయ వైద్యశాలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు మరియు సెక్యూరిటీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని వైద్యశాల సంఘ సేవకులు, అభివృద్ధి కమిటీ సభ్యులు కోటపల్లి బాబు రెడ్డి మరియు సురేంద్ర పోలిశెట్టి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గతంలో పనిచేసిన ఒక సెక్యూరిటీ కార్మికుడు, ప్రస్తుతం సంఘ నాయకుడిగా ఉన్న వ్యక్తి పీలేరు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడంతో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో సిబ్బంది తమ సమస్యలు, అనుభవాలు వివరించారు. సిబ్బంది మాట్లాడుతూ---తమకు ఆసుపత్రి అధికారులు లేదా వైద్య బృందం నుంచి ఎలాంటి ఇబ్బందులు, వేధింపులు లేవని స్పష్టం చేశారు. అయితే కొంతమంది రోగులు లేదా వారి బంధువుల నుంచి అప్పుడప్పుడు చిన్నచిన్న అవరోధాలు ఎదురవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రి సమయంలో మద్యం సేవించి ఆసుపత్రికి వచ్చే వ్యక్తుల వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం సెక్యూరిటీ సిబ్బందిని పెంచడం లేదా పోలీస్ భద్రతను ఆసుపత్రి పరిధిలో ఏర్పాటు చేయాలనిసిబ్బంది సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బంది సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# వేసవిలో జరిగే ప్రమాధాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - డిప్యూటీ. హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ





వాయల్పాడు (ప్రజా సీమ) : వేసవిలో సంభవించే ప్రమాధాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ, అన్నారు. మండలం లోని చింతపర్తి పి. హెచ్. సి.కేంద్రం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులు కు వేసవిలో సంభవించే ప్రమాదాలు ఐన పాము కాటు, జెర్రి, తెలు కుట్టుట, తేనె టీగలు,ఎలుక మరియు ఇతర విషపురుగుల కాటు మరియు కుక్క కాటు, వడ దెబ్బ,ఈతకు వెళ్లి మునిగి పోవుట, సంపుల మీద మూతలు వేయక పోవడం వల్ల జరిగే చిన్న పిల్లల మరణాలు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు, గ్యాస్ లీకేజీలపై మరియు మలేరియా జ్వరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాడిప్యూటీ హెచ్. ఈ. ఓ.మహమ్మద్ రఫీ మాట్లాడుచు వేసవిలో ఆరు బయట రాత్రి వేళల్లో నిద్రించడం వల్ల విషపురుగులు, పాము కాటు, తెలు, జెర్రి కాటు వంటి ప్రమాధాకర విషపురుగుల కాటుకు గురి అయి ప్రాణాలు కోల్పోఏ ప్రమాదం ఉన్నందున బయట నిదరించారాదనీ ఒకవేళ నిద్ర పోవలని వస్తే దోమతేర వాడుకోవాళన్నారు. రాత్రి వేళ పొలాల దగ్గరికి వెళ్లే సమయం లో టార్చిలైట్ వాడుకోవాలి. సంపుల పైన క్లోసింగ్ డోర్ లు వేయాలి. వంట పూర్తి ఐతే గ్యాస్ సిలెండర్ ఆఫ్ చేయాలి. అనవసంగా దిబ్బలకు, గడ్డి, చెత్తలకు అగ్గి పెట్టడం వల్ల గాలికి రగులుకొని అగ్ని ప్రమాదాలు జరగవచ్చు. ఉరుములు వచ్చే సమయం లో చెట్ల కింద ఉండరాదు. కరెంట్ వైర్లు మెల్ట్ అయి ఉంటే మరమ్మత్తులు చేయించుకోవాలి. పిల్లలను బావుల, చెరువుల దగ్గరకు ఈతకు పెద్దవారు తోడు లేకుండా పంపరాదు. మైనర్ లకు స్కూటర్ లు ఇవ్వరాదు. కుక్కకాటు, పాము కాటు లకు చింతపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు ఇంజక్షన్ మరియు మందులు అందుబాటులో ఉన్నాయని ఆస్పత్రి 24గం తెరవబడే ఉంటుందని ప్రజలు ఆరోగ్య సేవలు సద్వి యోగం చేసుకోవాలని అన్నారు. ప్రతీ శుక్రవారం డ్రై డే గా పాటించాలని, రోజు సాయంత్రం ఇంటి లోపల వేపాకు పొగ వేయాలని, సాయంత్రం ఇంట్లో లైట్స్ వేసిన సమయంలో కిటికీలు, తలుపులు మూసి వేయాలని అన్నారు. మలేరియా నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ హెచ్. ఈ. ఓ. మహమ్మద్ రఫీ,పర్యవేక్షకులు భానుబి, హెల్త్ అసిస్టెంట్ వలి సాబ్ , ఆశాకార్యకర్త స్వరూప, అనురాధ పాల్గొన్నారు.

# మదనపల్లెలో పోలీసుల మెగా కార్డన్ అండ్ సెర్చ్

## - 125 మంది సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు
## - సరైన రికార్డులు లేని 13 వాహనాలు సీజ్






మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా గురువారం తెల్లవారు జామున మదనపల్లె పట్టణంలో భారీ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. మదనపల్లె టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చంద్రకాలనీ వాల్మీకి నగర్,లక్ష్మీ నగర్,మంజునాథ్ కాలనీలలో పోలీసు యంత్రాంగం ఒక్కసారిగా తనిఖీలు చేపట్టింది. మదనపల్లె డిఎస్పీ బి.పావని పర్యవేక్షణలో జరిగిన ఈ ఆపరేషన్‌లో మొత్తం 11 ప్రత్యేక బృందాలు పాల్గొన్నాయి. తెల్లవారుజామున 4 గంటల నుంచి ఉదయం 7:30 గంటల వరకు కొనసాగిన ఈ సోదాల్లో మొత్తం 125 మంది పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. ఎక్కడా ఎటువంటి,అవాంఛనీయ ఘటనలు జరుగకుండా డ్రోన్ కెమెరాల సహాయంతో కాలనీల్లో గల్లీగల్లీని డేగ కన్నుతో పర్యవేక్షించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా పోలీసులు సుమారు 300 ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. దాదాపు 100 మంది స్థానికులతో నేరుగా ముఖాముఖి నిర్వహించి,అపరిచిత వ్యక్తులు లేదా అనుమానా స్పద కార్యకలాపాలపై ఆరా తీశారు. తనిఖీల సందర్భంగా సరైన పత్రాలు లేని 10 మోటార్ సైకిళ్లు,3 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యంగా మాదక ద్రవ్యాల కేసుల్లో పాత నిందితులైన నలుగురిని,డ్రగ్స్ వినియోగదారులని అనుమానిస్తున్న మరో ఆరుగురి ఇళ్లను పోలీసులు ప్రత్యేకంగా తనిఖీ చేశారు. అలాగే ఒక రౌడీ షీటర్‌పై నిఘా పెట్టి వారి ప్రస్తుత కార్యకలాపాలను పరిశీలించారు. నేర నియంత్రణ,అక్రమ కార్యకలాపాల నిరోధమే ధ్యేయంగా జిల్లావ్యాప్తంగా ఇలాంటి ఆపరేషన్లు కొనసాగుతాయని,కాలనీల్లో కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,ప్రజలందరూ పోలీసులకు సహకరించి కాలనీలను సురక్షితంగా ఉంచడంలో భాగస్వాములు కావాలని మదనపల్లి డిఎస్పీ బి.పావని కోరారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి టూటౌన్ సీఐ ఎస్.మహమ్మద్ రఫీ,తాలూకా సీఐ కె.కళా వెంకటరమణ,రూరల్ సీఐ ఎం.రవి నాయక్,వివిధ స్టేషన్ల ఎస్.ఐ మదనపల్లె టూ-టౌన్ ఎస్ఐలు,నాగేశ్వరరావు, రామాంజనేయులు, రామకృష్ణ (నిమ్మనపల్లి),మధు రామచంద్రుడు (ముదివేడు),చంద్రమోహన్ (తాలూకా),చిన్న రెడ్డెప్ప (చౌడేపల్లి),విష్ణు నారాయణ (సదుం) సిబ్బంది పాల్గొన్నారు.

# సంతానం లేని దంపతులకు సదావకాశం

## - నేడు మదనపల్లెలో ఉచిత సంతాన సాఫల్య శిబిరం
## - ప్రముఖ డాక్టర్లు ప్రశాంత్,శ్రీదేవి,సంహిత వెల్లడి



మదనపల్లె (ప్రజా సీమ) : పిల్లలు లేని దంపతులకు చెన్నైలోని ప్రముఖ వైద్యశాల ఫెర్టిలిటీ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత సంతాన సాఫల్య శిబిరము నిర్వహిస్తున్నట్లు డాక్టర్ సంహిత తెలిపారు. గురువారం మదనపల్లి పట్టణం సొసైటీ కాలనీలోని,శ్రీ మారుతి హెల్త్ హోమ్ వద్ద డాక్టర్ శ్రీదేవి విలేకరుల సమావేశంలో ఈ క్యాంపు వివరాలు తెలియజేశారు. ప్రతినెల పిల్లలు లేని స్త్రీలకు ఐయుఐ,ఐవిఎఫ్,ఐసిఎస్ఐ,ఐఎంఎస్ఐ వంటి పద్ధతిలో ద్వారా వీర్య కణాలు,అండాలను నిలువ చేసుకునే సదుపాయం ద్వారా చికిత్సలు అందించి సంతానం కలిగేలా ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. అండాల సంఖ్య తక్కువగా ఉన్న వారికి చికిత్స,గర్భసంచిలో,అండాశయంలో కణితులు,ట్యూబ్స్ మూసుకుపోవుటకు చికిత్స,జెనెటిక్ స్క్రీనింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇక పురుషులకు సంబంధించి ఆండ్రాలజీ,సెక్స్ సామర్థ్యం పెంపుదల,వీర్యకణాల సంఖ్య లేకుండా ఉండు వారికి చికిత్స,40ఎక్స్ మైక్రోస్కోప్ ద్వారా వృషణాల బయాప్సి,వేరికొసెల్ సర్జరీ,కారియోటైపింగ్ వంటి మెరుగైన చికిత్సలు అందించి సంతానం కలిగేలా చేయనున్నట్లు తెలిపారు. ప్రత్యేక వైద్య నిపుణుల ఉచిత ఓపి,కన్సల్టేషన్,ఉచిత స్కానింగ్,ఉచిత వీర్య పరీక్షలు,అన్ని రకముల ఐవీఎఫ్ ప్యాకేజీలపై ప్రత్యేక డిస్కౌంట్,ఫెర్టిలిటీ కౌన్సిలింగ్ (సంతాన సమస్యలకు)వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత సంతాన సాఫల్య శిబిరమును చెన్నైలోని ఫెర్టిలిటీ రీసెర్చ్ సెంటర్ డాక్టర్ ప్రశాంత్,డాక్టర్ సంహిత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు డాక్టర్ శ్రీదేవి పేర్కొన్నారు. శ్రీ మారుతి హెల్త్ హోమ్ (శ్రీదేవి హాస్పిటల్) వద్ద ఈ ఉచిత సంతాన సాఫల్య శిబిరము నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు.

# శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లిని దర్శించుకున్న తల్లెం భరత్ కుమార్ రెడ్డి





రైల్వే కోడూరు(ప్రజా సీమ) :రైల్వే కోడూరు పట్టణంలో వెలసియున్న గంగమ్మ తల్లిని గురువారం నాడు దర్శించుకుని పూజలు నిర్వహించి రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు డి ఆర్ యు సి సి రైల్వే బోర్డు మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగమ్మ తల్లిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని,అమ్మ వారి దీవెనలు అందరి పై ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గల్లా శ్రీనివాసులు వెంకటేష్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


# ఎలిజిబిలిటీ టెస్ట్‌లో ప్రతిభ మెరుపులు



కె.వి పల్లి(ప్రజా సీమ) : కె.వి పల్లి మండలం, మోడల్ స్కూల్లో ఐదో తరగతి నుంచి ఆరో తరగతికి ప్రవేశాల కోసం ఎలిజిబిలిటీ టెస్ట్ నిర్వహించారు. ఎంఈఓ రెడ్డి భాషా ఆధ్వర్యంలో, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు నాయక్ పర్యవేక్షణలో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. విద్యార్థులు ఉత్సాహంగా హాజరై ప్రతిభను చాటుకున్నారు. పరీక్ష ఫలితాల్లో తానేరు సాన్విత 96 మార్కులతో మొదటి ర్యాంకు సాధించి ప్రతిభ చూపింది. బిల్లులి శ్రీలక్ష్మి 85 మార్కులతో ద్వితీయ స్థానం దక్కించుకుంది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విజేత విద్యార్థులను అభినందించారు. పాఠశాల యాజమాన్యం మెరుగైన విద్యా ప్రమాణాలతో పాటు పారదర్శక ప్రవేశ ప్రక్రియను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి పరీక్షలు గ్రామీణ విద్యార్థుల్లో పోటీ భావన పెంపొందించడంలో దోహదపడతాయని పేర్కొన్నారు.

# మన్నూరు గంగమ్మను దర్శించుకున్న చమర్తి





రాజంపేట(ప్రజా సీమ) : గురువారం రాజంపేట పట్టణం,మన్నూరు గ్రామం నందు పర్యటిస్తూ వైభవంగా మొదలైన మన్నూరు గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వహకులు అమ్మవారి తీర్థప్రసాదాలను చమర్తి జగన్ మోహన్ రాజు కి అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళలకు కూటమి ప్రభుత్వం లో పెద్ద పీట

**- మహిళల రక్షణకు తిరుగులేని అస్త్రం శక్తి యాప్**

**- సెల్ ఫోన్ ఉంటే శక్తి మీ వెంటే**

**- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**













రాజంపేట(ప్రజా సీమ) :అన్ని రంగాలలో దూసుకుపోతున్న మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం " శక్తి యాప్ " ద్వారా తిరుగులేని భద్రత కల్పిస్తుందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. గురువారం నాడు రాజంపేట పట్టణం, స్థానిక వజ్రం కళ్యాణమండపం నందు పోలీస్ శాఖ ఆహ్వానం మేరకు "శక్తి యాప్ " మహిళలకు అవగాహన కల్పించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చమర్తి జగన్ మోహన్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట బయట మహిళలకు శక్తి యాప్ ఎంతో భద్రతనిస్తుందని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. పోలీసుల సలహాలు సూచనలు పాటించి రక్షణ పొందాలన్నారు.గడప దాటితే మహిళకు తిరుగు లేదన్నారు. అంతేకాకుండా మహిళలు స్వేచ్ఛగా బయటకు రావాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ "శక్తి యాప్ " ద్వారా మహిళలను చైతన్యవంతం చేస్తున్నారని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ కేవలం సెల్ఫీలకు, అందం చూసుకునేందుకు కాదని, రక్షణకు కూడా పనికొస్తుందని "శక్తి యాప్" ను గుర్తుంచుకోవాలన్నారు. మొబైల్ మీ దగ్గర ఉంటే భద్రత మీ దగ్గర ఉన్నట్లేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2004లో డ్వాక్రా మహిళల ఆర్థిక శక్తి ఎంతో ప్రపంచానికి చెప్పారన్నారు.పురుషులు వెళితే బ్యాంకు ఏం షూరిటీ పెడతారని అడుగుతున్నారని అదే డ్వాక్రా మహిళలు బ్యాంకుకు వెళితే కేవలం ఆధార్ కార్డు తీసుకువెళ్తే లక్ష నుంచి మూడు రెండు మూడు లక్షల వరకు వరకు కూడా ఎలాంటి షూరిటీ లేకుండా రుణం లభిస్తుందని జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళల సత్తా అంటే ఇదేనన్నారు. ఆర్థిక క్రమశిక్షణ వల్ల డ్వాక్రా మహిళలకు బ్యాంకులో రుణాలు అందిస్తున్నాయని తెలియజేశారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా పురోభివృద్ధి సాధించారని, గడప దాటడం వల్లే ఇది సాధ్యమైందని చమర్తి పేర్కొన్నారు. ఇప్పుడు స్వేచ్ఛగా గడప దాటేందుకు శక్తి ఆప్ ఉందని గుర్తు చేశారు చదువుకునే పిల్లలు కూడా శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని జగన్ మోహన్ రాజు సూచించారు. పట్టణ సీ.ఐ నాగార్జున,కడప దిశా ఇన్స్పెక్టర్ యల్లం రాజు,మార్కెట్ కమిటీ చైర్మన్ కి ఎన్ని సుబ్బ నరసయ్య నాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,పట్టణ ఎస్సై వెంకటేశ్వర్లు,మాజీ కౌన్సిలర్ మనుబోలు వెంకటేశ్వర్లు,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మందా శ్రీనివాసులు,దిశా పోలీస్ సిబ్బంది, మహిళలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# కన్నుల పండుగలా శ్రీమహామ్మారెమ్మ విగ్రహ పునఃప్రతిష్ట

**- హాజరైన ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేలు,పురప్రముఖులు**

**- ఎస్.బి.ఐ కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం**









మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లి పట్టణంలోని ఎస్బిఐ కాలనీ నందు గురువారం శ్రీ మహామ్మారెమ్మ దేవస్థానం శంకుస్థాపన మహోత్సవం అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత వైభవం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,నవాజ్ బాషా,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి,ఏబీసీ ప్రొడక్షన్స్ నిర్మాత డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.వీరికి ఆలయ కమిటీ అధ్యక్షులు బొమ్మాడి రామకృష్ణా రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ కొండుపల్లి ప్రసాద్ బాబు,సెక్రటరీ గంగసాని మస్తాన్ రెడ్డి,ట్రెజరర్ పి.వి.శ్రీనివాస రామమూర్తి (భవాని శ్రీను),జాయింట్ సెక్రటరీ ఎస్.మాధవ్ రెడ్డి,కో- ట్రెజరర్ ఎం.వెంకటరమణ,ఆలయ ట్రస్టీలు బి.వెంకటేశ్వర రెడ్డి,శ్రీరామ సహదేవ నాయుడు,వెంకట్రాయుడు,గౌరవాధ్యక్షులు నాదెళ్ల వెంకటేశ్వర ప్రసాద్ (శివన్న),డి.ద్వారకనాథ్ రెడ్డి,వరదారెడ్డి నారద రెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు.ఇందులో భాగంగా వారికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం అద్భుతంగా ఉందని,అమ్మవారి పునఃప్రతిష్ట మహోత్సవం బ్రహ్మాండంగా నిర్వహించారని ఆలయ కమిటీని ప్రశంసించారు.అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అమ్మవారి చల్లని ఆశీస్సులతో ఆలయ నిర్మాణాన్ని దిగ్విజయంగా పూర్తి చేశామని,అదే స్ఫూర్తితో పునఃప్రతిష్ట మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణంలో పూర్తి చేయడం జరిగిందన్నారు.ఇందుకు ఆలయ కమిటీ,సహకరించిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.అనంతరం భక్తులకు పెద్దఎత్తున అన్నప్రసాద వితరణ గావించారు.ఈ కార్యక్రమంలో జేసీ రెడ్డెప్ప,శ్రీనివాసులు,మల్లి,తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్,ప్రభు కురబ గౌడ్ మరియు భక్తులు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# డిజిటల్ పుస్తకాలు ముద్రిత పుస్తకాలు పై చర్చ వేదిక



ఏప్రిల్ 23(గుడివాడ):ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా అక్కినేని నాగేశ్వరరావు కళాశాల గ్రంథాలయంలో కంప్యూటర్ మరియు లైబ్రరీ విభాగాల ఆధ్వర్యంలో డిజిటల్ పుస్తకాలు మరియు ముద్రిత పుస్తకాలపై గ్రూప్ డిస్కషన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో యంసిఎ మరియు యంఎస్సి కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు పాల్గొని, తమ చదువు అలవాట్లు మరియు అవసరాల ఆధారంగా ఈ రెండు విధానాల్లో ఏది అనుకూలమో చర్చించారు. విద్యార్థుల అభిప్రాయం ప్రకారం, సౌలభ్యం మరియు సులభ ప్రాప్తి కోసం డిజిటల్ పుస్తకాలు ఉపయోగకరంగా ఉండగా, లోతైన అధ్యయనం మరియు ఏకాగ్రత కోసం ముద్రిత పుస్తకాలు మరింత అనుకూలంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ రెండు విధానాలను సమతుల్యంగా ఉపయోగించడం ఉత్తమమని వారు ఏకాభిప్రాయానికి వచ్చారు. కాలేజీ విద్యార్థుల చదువు అలవాట్లు వేగంగా మారుతున్న నేపథ్యంలో, సాంకేతిక అభివృద్ధితో డిజిటల్ పుస్తకాలు విస్తృతంగా వినియోగంలోకి వచ్చినప్పటికీ, ముద్రిత పుస్తకాలు తమ ప్రత్యేక స్థానాన్ని ఇంకా నిలుపుకున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.జె.ఎస్. కుమార్ తెలిపారు. ఈ రెండు విధానాల ప్రయోజనాలు మరియు లోపాలను అర్థం చేసుకోవడం

# 'రీ-సర్వే' మాటున ఫోర్జరీ భాగోతం!

## -తూతూమంత్రపు ఎండార్స్మెంట్లతో ఫిర్యాదులను అటకెక్కిస్తున్న రెవెన్యూ అధికారులు



ఏపీ బ్యూరో(ప్రజా సీమ) : భూమి రికార్డులను పారదర్శకంగా మార్చాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రీ-సర్వే' కొందరు అధికారుల అవినీతికి, మరికొందరు అక్రమార్కుల అదృష్టానికి మార్గంగా మారుతోందా? అంటే అవుననే అంటున్నాయి మహదేవపల్లికి చెందిన రిటైర్డ్ వీఆర్వో బసిరెడ్డి ఆవేదన నిండిన ఫిర్యాదులు. వారసత్వంగా రావాల్సిన భూమి మాయమవ్వడం ఒక ఎత్తయితే, సర్వేయర్ ఏకంగా రైతు సంతకాన్నే ఫోర్జరీ చేసి రికార్డులు తారుమారు చేశారన్న ఆరోపణలు మరో ఎత్తయ్యాయి. రెవెన్యూ అధికారులు విచారణ పేరిట కాలయాపన చేస్తూ బాధితుడికి న్యాయం చేయడం లేదు. ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో ఓ ఫిర్యాదుకు ఇచ్చిన ఎండార్స్మెంట్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి రికార్డులు తీసుకురావడానికి సమయం అడిగారని పేర్కొన్నారు. రెండు నెలలు దాటినా అతీగతీ లేదు. దానికన్నా ముందు ఇలాంటి ఎండార్స్మెంటే ఇచ్చి ఆ ఫిర్యాదును అటకెక్కించడం ఇక్కడ గమనార్హం.

**అంకెల్లో మాయాజాలం.. మాయమైన విస్తీర్ణం**

బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. కడప జల్లా చక్రాయపేట మండలంలోని మహదేవపల్లె గ్రామ పొలం సర్వే నంబర్ 386లో తన తండ్రి నుంచి వారసత్వంగా రావాల్సిన 5.15 ఎకరాల భూమికి గాను, కొత్త పాసు పుస్తకంలో కేవలం 4.39 ఎకరాలు మాత్రమే నమోదైంది. అంటే దాదాపు 76 సెంట్ల భూమి రికార్డుల్లో గాలిలో కలిసిపోయింది. అలాగే, సర్వే నంబర్ 393/2లో ఉన్న 0.80 సెంట్ల భూమికి పక్కా ఆధారాలు ఉన్నప్పటికీ, పాసు పుస్తకంలో ఆ వివరాలే లేకపోవడం గమనార్హం. ఆయన కుమారుడు అశోక్ కుమార్ రెడ్డికి ఇచ్చిన భూమి విషయంలోనూ ఇదే పరిస్థితి. సర్వే నంబర్ 482/3లో రావాల్సిన 0.54 సెంట్లు కాస్తా ఆన్-లైన్ రికార్డుల్లో 0.46 సెంట్లకే పరిమితమైంది.

**ఫోర్జరీతో అక్రమ లబ్ధి?**

ఈ కథలో విలన్ పాత్ర పోషిస్తున్నది గ్రామ సర్వేయర్ అని బాధితుడు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. బాధితుడి అనుమతి లేకుండా, కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా ఆయన సంతకాన్ని ఫోర్జరీ చేసి, సర్వే నెంబర్లను సబ్-డివిజన్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ దాయాది అయిన తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డికి అక్రమంగా లబ్ధి చేకూర్చేందుకే సర్వేయర్ ఈ సాహసానికి ఒడిగట్టారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వాగు పొరంబోకు ఆక్రమణ.. రస్తా బంద్**


అక్రమాలు కేవలం పట్టా భూములతోనే ఆగలేదు. సర్వే నంబర్ 392లోని 1.42 ఎకరాల వాగు పొరంబోకు భూమిని కూడా శివప్రసాద్ రెడ్డి రెవెన్యూ అధికారుల అండతో ఆక్రమించుకున్నట్లు తెలుస్తోంది. వాగును ఆక్రమించి సాగు చేస్తుండటంతో వర్షపు నీరు పారే దారి లేక పక్కనే ఉన్న రైతుల పొలాలు కోతకు గురవుతున్నాయి. రైతులు తమ పొలాలకు వెళ్లే దారిని కూడా అడ్డుకుంటూ అక్కడ ఇనుప గేట్లు బిగించి దౌర్జన్యానికి దిగుతున్నారని గ్రామస్తులు కూడా విచారం వ్యక్తం చేస్తున్నారు.

**బావి, రస్తా కూడా పరాయి పాలు!**

పూర్వీకుల కాలం నుండి రస్తా, బావి కోసం కేటాయించిన 1.69 ఎకరాల ఉమ్మడి భూమిని కూడా కుటుంబ సభ్యుల పేర్ల మీద ఆన్-లైన్ చేయించుకోవడం అధికారుల పనితీరుపై అనుమానాలను రేకెత్తిస్తోంది. బాధితుడి ఫిర్యాదులపై రెవెన్యూ అధికారులు మూడుసార్లు నోటీసులు ఇచ్చినా నిందితుడు స్పందించలేదు. అయినా అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉన్న మర్మమేంటో అర్థం కావడం లేదని బాధితుడు ప్రశ్నిస్తున్నారు.

**కలెక్టర్ న్యాయం చేస్తాడా?**

"మా భూమి మాకు దక్కాలి.. ఫోర్జరీకి పాల్పడిన సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలి.. ఆక్రమణకు గురైన వాగును విడిపించి గ్రామ అవసరాలకు కేటాయించాలి" అని బాధితుడు కడప జిల్లా కలెక్టర్ గారికి మొరపెట్టుకున్నారు. అక్రమంగా సంపాదించిన పాసు పుస్తకాలను రద్దు చేసి, రికార్డులను సరి చేయాలని ఆయన కోరుతున్నారు. మరి ఈ భూ మాయాజాలంపై జిల్లా యంత్రాంగం ఎలా స్పందిస్తుందో, బాధితుడికి న్యాయం జరుగుతుందో లేదో వేచి చూడాలి.



# మంత్రి నాదెండ్ల మనోహర్ తండ్రికి నివాళులు

## - జనసేన నేతల పరామర్శ



పీలేరు(ప్రజా సీమ) రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తండ్రి, మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మృతి పట్ల జనసేన పార్టీ నేతలు గురువారం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసానికి చేరుకున్న వారు భాస్కరరావు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, పీలేరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బెజవాడ దినేష్, పుంగనూరు ఇంచార్జ్ చిన్న రాయల్, తంబళ్లపల్లె ఇంచార్జ్ సాయినాథ్ తదితరులు మంత్రి మనోహర్‌ను కలిసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భాస్కరరావు మృతి రాష్ట్ర రాజకీయ రంగానికి తీరని లోటని పేర్కొన్న నేతలు, ఆయన ప్రజాసేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

# నూతన డిఎస్పీ పావనిని సన్మానించిన ఏ.కవితా రాణి




మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లె నూతన డిఎస్పీ పావనిని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీకి పూలమొక్కను బహుకరించి, శాలువాతో ఘనంగా సన్మానించి సంస్థ జ్ఞాపికను అందజేశారు. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ?నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను డిఎస్పికి వివరించారు. అన్నమయ్య జిల్లాలో ఎంతో ఘన చరిత్ర కలిగిన మదనపల్లె డివిజనుకి మహిళా పోలీస్ అధికారిణిగా బాధ్యతలు చేపట్టడంపై హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ నిరాధారణకు గురైన పిల్లలను చేరదీసి ఆశ్రయం, బాల కార్మికులు, డ్రాపౌట్స్ పిల్లలకు ఒత్తిడి లేని విద్య అందించే విధంగా ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ద్వారా ఉచిత విద్య, నిరాశ్రయులైన వృద్ధులకు వృద్ధాశ్రమంతోపాటు ఆహారాన్ని, మానసిక సంతోషంతోపాటు మేమున్నామని భరోసాన్ని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ అందించడానికి కృషి చేస్తున్నట్లు ఏ.కవితా రాణి వివరించారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్, సి.ఆర్.రెడ్డి ప్రసన్న, భార్గవి పాల్గొన్నారు.


# ఉర్దూ ఉన్నత పాఠశాలకు 36000 వేల రూపాయల టీవీ వితరణ




గాలివీడు(ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం నూలివీడు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు గాను లివేహరునిస్సా ఆయన భర్త జ్ఞాపకార్థంగా, సిమెంట్ అంగడి ఖాదర్ వలీ గణిత ఉపాధ్యాయుడు షేక్ జాకీర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.ఏ.మునవర్ భాష లు కలసి పాఠశాలకు 36వేల ఆండ్రాయిడ్ టీవీని విద్యార్థుల కోసం కొనివ్వడం జరిగినది ప్రధాన ఉపాధ్యాయుడు మున్వర్ భాష మాట్లాడుతూ ఈ ఆండ్రాయిడ్ టీవీ వలన విద్యార్థులకు సులభంగా సృజనాత్మకంగా విద్యను అందించడానికి ఈటీవీ ఎంతగానో ఉపయోగపడుతుందని దీని ద్వారా విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచి వచ్చెను తెలియజేయ మైనది .దాతలు అంతో ఎంతో సహకారం అందించడం వారికి ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు కలిసి ఇంకొంచెం అమౌంటు కలిపి విద్యార్థుల కోసం పాఠశాల అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఆనందంగా ఉంది దాతల సహకారాలు ఇలాగే కొనసాగించాలని మన పాఠశాల అభివృద్ధికి పాటు పడతారని ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని కోరడమైనది. ప్రధానోపాధ్యాయుడు అయినా ఎస్.ఏ. మునవర్ భాష స్కూల్ కమిటీ కమిటీ చైర్మన్ షేక్ ఆస్మా, అమ్మాజీ మరియు పాఠశాల బృందం తరపున కృతజ్ఞతలు తెలపడం అయినది. లిఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ఆస్మా, వైస్ చైర్మన్ మహమూద్, ఉపాధ్యాయులు షేక్ జాకీర్ భాష గణిత ఉపాధ్యాయులు, ఫయాజ్ భాష సోషల్ ఉపాధ్యాయులు, గోవింద్ రెడ్డి ఆంగ్ల ఉపాధ్యాయులు, షబానా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు, ఉమ్మే కుల్సుం ఉర్దూ ఉపాధ్యాయులు, సోమ శ్రీదేవి తెలుగు ఉపాధ్యాయురాలు, దాతలు మేహ్రూనిస , సిమెంట్ అంగడి ఖాదర్ వలీ, నైట్ వాచ్ మెన్ హాఫీజుల్లా, బి బి జాన్ ఆయా, మధ్యాహ్న భోజన సహాయకులు నసీబ్ జాన్ తదితరులు పాల్గొనడం అయినది.

# అనారోగ్యంతో పీలేరు హెడ్ కానిస్టేబుల్ వెంకటరమణ మృతి

## - కన్నీటి వీడ్కోలు పలికిన పోలీసులు





పీలేరు(ప్రజా సీమ) : అధికార లాంఛనాలతో అంత్యక్రియలు దహన సంస్కారాల తక్షణ ఖర్చుల నిమిత్తం ఎస్పీ ఆదేశాల మేరకు 1 లక్ష రూపాయలు సాయం పీలేరు పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ 3175 గా పనిచేస్తున్న బి.వెంకటరమణ (55) అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మరణం జిల్లా పోలీసు శాఖలో విషాదాన్ని నింపింది. గురువారం ములకలచెరువు మండలం చౌడ సముద్రం గ్రామంలో జరిగిన అంతిమయాత్రలో పోలీసు అధికారులు, తోటి సిబ్బంది, బంధువులు , కుటుంబసభ్యులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. 1993లో పోలీస్ శాఖలో చేరిన వెంకటరమణ, సుమారు 33 ఏళ్ల పాటు చిత్తూరు అన్నమయ్య ఉమ్మడి జిల్లాలలో వివిధ ప్రాంతాల్లో ప్రజలకు సేవలందించారు. విధి నిర్వహణలో ఎంతో క్రమశిక్షణగా ఉండే ఆయన, అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతూ మరణించడం అందరినీ కలిచివేసింది. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు (కుమార్తె, ఇద్దరు కుమారులు)ఉన్నారు. కుటుంబానికి అండగా ఉంటాం: ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ వెంకటరమణ మృతి పట్ల అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఒక హెడ్ కానిస్టేబుల్ ను కోల్పోవడం బాధాకరమని, వారి కుటుంబానికి పోలీసు శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా హెడ్ క్వార్టర్స్ నుండి ఏఆర్ఎస్ఐ జయచంద్ర, ములకలచెరువు ఏఎస్ఐ శ్యాంసుందర్ మృతుని నివాసానికి చేరుకుని నివాళులర్పించారు. దహన సంస్కారాల తక్షణ ఖర్చుల నిమిత్తం ఎస్పీ ఆదేశాల మేరకు 1 లక్ష రూపాయల నగదును మృతుని సతీమణి భారతమ్మకు అందజేసి ఓదార్చారు.

గౌరవ వందనంతో వీడ్కోలు. చౌడ సముద్రం గ్రామంలో వెంకటరమణ భౌతికకాయానికి పోలీసులు నివాళులర్పించారు. ఏఆర్ పోలీసుల ప్రత్యేక బృందం గాలిలోకి కాల్పులు జరిపి ప్రభుత్వ అధికార లాంఛనాలతో కడసారి గౌరవం చాటారు.

# నక్ష ప్రాజెక్టు ప్రక్రియపై చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

అనంతపురం, ఏప్రిల్ 23 : నక్ష ప్రాజెక్టు ప్రక్రి యపై ప్రత్యేక చర్యలు తీసుకొని వీలైనంత త్వరగా ప్రక్రియను పూర్తి చేసి నివేదించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తో కలిసి మునిసిపల్, ఏపీఎస్పీ డీసీఎల్, బిఎస్ఎన్ఎల్, సర్వే , లీడ్ బ్యాంక్ ,ఆర్టీసీ తదితర శాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నక్ష ప్రాజెక్టు అమలు ద్వారా నగరాలు, పట్టణాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధిసాధ్యమవుతుందని భావించి భారత ప్రభుత్వం "నక్ష ప్రాజెక్టు" అనే ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించిన నేపథ్యంలో అనంతపురం కూడా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కానున్న తరుణంలో సంబంధిత శాఖ అధికారులు ఈ విషయంలో ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు.

# గాలివీడులో 92 సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభం

## అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కనుబిల్లి



గాలివీడు (ప్రజా సీమ) : మండల వ్యాప్తంగా ప్రజల భద్రత కోసం మొత్తం 92 కెమెరాలను ఏర్పాటు చేయగా, అందులో 68 సోలార్ కెమెరాలు ఉండటం విశేషం. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆధునిక కాలంలో నేరాల అదుపునకు సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, ఈ వ్యవస్థ నేరస్థుల గుండెల్లో వణుకు పుట్టిస్తుందని తెలిపారు. కిడ్నాప్‌లు, దొంగతనాలు, హత్యలు వంటి నేరాలను అరికట్టడంలో నిఘా కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కెమెరాల ఏర్పాటు కోసం సహకరించిన దాతలు, వ్యాపారులు, రాజకీయ నాయకులను ఎస్పీ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కృష్ణమోహన్, సీఐ కృష్ణ నాయక్, ఎస్ఐ నరసింహ రెడ్డి, లక్కిరెడ్డి పల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్





(ప్రజా సీమ)మచిలీ పట్నం: ఏప్రిల్ 23 : మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూ పరిపాలన ప్రధాన కమిషనర్ జి విజయలక్ష్మి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేష్ కుమార్ తదితర ఉన్నతాధికారులు రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ ఎం నవీన్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ప్రధానంగా 22ఏ నిషేధిత భూములు, రీ-సర్వే పురోగతి, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, ఘన వ్యర్థాల యూనిట్ల ఏర్పాటు కోసం భూ సేకరణ, జల ధార జల హారతి ప్రాజెక్ట్ తదితర అంశాలపై సమీక్షించారు. ఆయా అంశాలపై వారు జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. వీడియో కాన్ఫరెన్స్లో డిఆర్ఓ కె. చంద్రశేఖరరావు, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, డ్వామా పీడీ శివప్రసాద్, డ్రైనేజీ ఈఈ కిరణ్ బాబు, భూగర్భ జల శాఖ ఏడీ బిందుశ్రీ, మచిలీపట్నం నగర సహాయ కమిషనర్ గోపాలరావు, భూ రికార్డులు సర్వే, దేవాదాయ, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం





(ప్రజా సీమ) ఏప్రిల్ 23(గుడివాడ):శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో 2528వ కార్యక్రమం నిర్వహించారు. మాదాటి శివ నాగమల్లేశ్వరి మరియు కతారి శేషుబాబు ( గుడివాడ మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ ) తల్లి గారైన కీ.శే.కతారి రాజామణి 5 వ వర్ధంతి సందర్భంగా గుడివాడలో ఉన్న కర్ల వృద్ధాశ్రమం,శాంతి వృధాశ్రమం, మరియు కరుణాపీఠం వృధాశ్రమశీలో ఉన్న వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు గౌరిపర్తి సతీష్ కుమార్, ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరపుతయ్య, యాదవ సంఘం నాయకులు జాజుల తాతారావు,కతారి కుషాల్, కర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అంతిమ ఖర్చులకి ఆర్ధిక సాయం అందించిన ఆదిత్య చౌదరి



(ప్రజా సీమ)ఏప్రిల్ 23,పెద్దపాలపర్రు:శ చిన్నప్రత్తిపాడు గ్రామంలో వ్యవసాయ కూలిపనులు చేసన్తూ నివసిస్తున్న ముత్యాల బుజ్జి భార్య వెంకటేశ్వరమ్మ అనారోగ్యం సమస్యతో భాధపడుతూ మరణించగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి కి తెలిసి వారి తనయుడు ఆదిత్య చౌదరి చేత అంతిమ యాత్ర ఖర్చులకు తక్షణ ఆర్ధిక సహాయం అందించారు. మృతులురాలికి సంతానం లేదని కూలి పనులు చేస్తూ జీవన పోషణ చేస్తూ జీవిస్తున్నారని చుట్టు ప్రక్కల వారితో ఎంతో ఆప్యాయత, అనురాగాలతో కలసి మెలిసి ఉండేదని,చిన్న ప్రత్తిపాడు గ్రామస్తులు ఆదిత్య చౌదరికి తెలియచేసారు. చిన్నప్రత్తిపాడు గ్రామస్తులుతో కలసి ఆదిత్య చౌదరి వెంకటేశ్వరమ్మ పార్థివ దేహానికి నివాళులు అర్పించి,మృతురాలి భర్తకి తన ప్రాఘాడ సానుభూతిని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో చల్లగుళ్ల వెంకట రమణ, గన్నమనేని శివ,లింగం శ్రీను, తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




# సాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ సీబీఎస్ఈలో కొత్త మైలురాయి

## - 2026 బ్యాచ్‌కు 100 శాతం ఫలితాలు








రాజంపేట(ప్రజా సీమ) : సాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ సీబీఎస్ఈ, రాజంపేటలో గ్రాడ్యుయేషన్ డే మరియు వార్షికోత్సవం ఘనంగా నిర్వహించబడింది. విద్యా ప్రతిభతో పాటు సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తూ ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా 57 మంది విద్యార్థులు సీబీఎస్సీ 10వ తరగతి బోర్డు పరీక్షలకు హాజరై 100 శాతం ఉత్తీర్ణత సాధించడం సంస్థకు గర్వకారణమైంది. ఈ విశిష్ట ఫలితంతో 2025--26 విద్యాసంవత్సరానికి రాజంపేటలో అగ్రగామి సిబిఎస్ ఈ విద్యాసంస్థగా సాన్వి మరోసారి తన స్థానాన్ని నిలబెట్టుకుంది. ఈ కార్యక్రమానికి సంస్థ యాజమాన్యం చైర్మన్ కొండూరు శరత్ కుమార్ రాజు, సీఈఓ శంకర్ రాజు, డైరెక్టర్ కొండూరు భరత్ కుమార్ రాజు, ప్రిన్సిపాల్ మడుగు ప్రభాకర్ హాజరై కార్యక్రమాన్ని ఘనత వహించారు. 'స్టార్స్ ఆఫ్ సాన్వి' సన్మాన కార్యక్రమం ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను "స్టార్స్ ఆఫ్ సాన్వి" పేరిట సన్మానించారు. గోల్డ్ మెడలిస్ట్: జి. రిషిత -- 93 శాతం, సిల్వర్ మెడలిస్ట్: ఎస్. కుసుమ గీతాంజలి -- 87.4 శాతం, బ్రోంజ్ మెడలిస్ట్: సి. సుప్రజ -- 85 శాతం, విలువలతో కూడిన ఉత్తమ విద్య ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ కొండూరు శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ, "మా ఫలితాలు కేవలం సంఖ్యలు కావు, అవి 'విలువలతో కూడిన ఉత్తమ విద్య' అనే మా సిద్ధాంతానికి నిదర్శనం. రాజంపేటలో అగ్రస్థానంలో నిలవడం గౌరవం మాత్రమే కాదు, బాధ్యత కూడా," అని అన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారాన్ని ఆయన అభినందించారు. సృజనాత్మక దిశగా వార్షికోత్సవం "క్రియేటివ్ హరైజన్స్" థీమ్‌తో జరిగిన వార్షికోత్సవ వేడుకలు విద్యార్థుల ప్రతిభకు వేదికగా మారాయి. సంప్రదాయం, ఆధునికత కలగలిపిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇవి పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా సమగ్ర అభివృద్ధికి సాన్వి కట్టుబాటును ప్రతిబింబించాయి. ప్రిన్సిపాల్ సందేశం ప్రిన్సిపాల్ మడుగు ప్రభాకర్ మాట్లాడుతూ, "మేము కేవలం పాఠ్యాంశాలను బోధించడం కాదు; వ్యక్తిత్వం, సామర్థ్యాన్ని నిర్మిస్తున్నాం. మా విద్యార్థులు పట్టణంలో అగ్రస్థానంలో నిలవడం మొత్తం పాఠశాల కుటుంబం కృషికి నిదర్శనం," అని అన్నారు. ఉన్నత విద్యా దిశగా సాన్వి ప్రయాణం 2026 బ్యాచ్ కొత్త దశలోకి అడుగుపెడుతున్న ఈ సమయంలో, సాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ రాజంపేటలో నాణ్యమైన విద్యకు దీపస్తంభంగా తన కట్టుబాటును మరోసారి చాటుకుంది.

# రూ.13.50 కోట్లతో గుడివాడలో విద్యుత్ వ్యవస్థ పటిష్టం

## -ఎమ్మెల్యే వెనిగండ్ల రాము -వేసవిలో విద్యుత్ కోతలు తలెత్తకూడదు



(ప్రజా సీమ)గుడివాడ,ఏప్రిల్ 22: కూటమి ప్రభుత్వ హయాంలో గుడివాడ నియోజకవర్గంలో రూ. 13.50 కోట్ల నిధులతో విద్యుత్ వ్యవస్థను అభివృద్ధి చేసినట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. ప్రతి గ్రామంలో నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. గుడివాడ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామాల వారీగా జరుగుతున్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలం దృష్ట్యా,ఎట్టి పరిస్థితుల్లోనూ కరెంటు కోతలు ఉండకూడదనీ,గ్రామాల్లో లో వోల్టేజ్ సమస్య, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం లాంటివి జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదు లు వచ్చిన వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గుడివాడలో విద్యుత్ శాఖ పనితీరుపై సంతృప్తిగా ఉందని, ఇదే ఉత్సాహంతో పని చేయాలని అధికారులను ఎమ్మెల్యే రాము అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో విద్యుత్ వ్యవస్థను పటిష్టం చేయడానికి కూటమి ప్రభుత్వంలో రూ. 13.50 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారుగుడివాడ పట్టణంలో రూ. 2.43 కోట్ల నిధులతో వర్కులు పూర్తయ్యాయన్నారు. రూ. 6.96 కోట్ల నిధులతో మోడల్ సెమీ ఇండోర్ సబ్ స్టేషన్, మరమ్మత్తులకు గురైన స్తంభాల మార్పు, నూతన ట్రాన్స్ ఫామ్ ఏర్పాటు తదితర పనులు జరుగుతున్నాయని తెలియజేశారు. గుడివాడ రూరల్ మండలం మోటూరులో రూ. 1.15 కోట్లతో 5 ఎంబీఏ పవర్ సబ్ స్టేషన్ మంజూరు అయినట్లు తెలిపారు. నందివాడ మండలం పుట్టకుంట గ్రామం నుండి నందివాడ వరకు రూ. 1.49 కోట్లతో అదుపు విద్యుత్తు లైన్ నిర్మాణం పూర్తయిందని తద్వారా ఆ ప్రాంతంలో సుదీర్ఘ విద్యుత్ సమస్యలకు పరిష్కారం లభించినట్లు అయిందన్నారు. రూ. 2.56 లక్షల నిధులతో నందివాడ మండలంలో అదనపు ట్రాన్స్ఫార్మర్లు,విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నామని, రూరల్ మండలంలో 15 లక్షలతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుడివాడ టిడ్కో కాలనీ నుండి కౌత వరం సబ్టేషన్ వరకు రూ. 2.20 కోట్ల నిధులతో నూతన సర్వీస్ లైన్ నిర్మాణం పూర్తి అయిందని, 37 లక్షలతో మండలంలో డ్యామేజ్ అయిన స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. నియోజకవర్గంలో అవసరమైన చోట్ల నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు, పాత కరెంటు స్తంభాల స్థానంలో కొత్తవి వేయడం, వదులుగా ఉన్న లైన్లు బిగించడం లాంటి పనులపై ప్రత్యేక దృష్టిపెట్టామన్నారు. ప్రతి గ్రామంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా ఉండాలనీ, అందుకే ముందుగానే ప్రణాళికతో పనిచేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ఎలక్ట్రికల్ డీఈ బిబి శ్రీనివాసరావు, టౌన్ ఎలక్ట్రికల్ ఏడి బాపిరాజు, గుడ్లవల్లే ఏడి కిరణ్, ఎలక్ట్రికల్ ఏఈలు మండలాలు ఉష, బ్రహ్మానందరావు, కుమార్, సూర్య ప్రకాష్ ,శ్యామల,శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక ప్రజాసీమ జాతీయ తెలుగుదినపత్రిక


# ఆరోగ్యం



## రోజూ ఒక టీ స్పూన్ పొడి చాలు.. షుగర్, గుండె, కొలెస్ట్రాల్ సమస్యలు దూరం..!!

మునగాకులో అనేక రకాల పోషకాలు ఉన్నాయి. మునగాకు పొడి అనేది ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ప్రకృతిసిద్ధమైన ఔషధం. మునగాకులో అనేక రకాల పోషకాలు ఉన్నాయి. మునగాకును ఎండబెట్టి పొడి చేసి కూడా తినవచ్చు. మునగాకు పొడిని రోజూ ఒక టీస్పూన్ మోతాదులో తినడం వల్ల ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు. దీర్ఘ కాలిక సమస్యల నియంత్రణలో ఈ పొడి ఎంతో మేలు చేస్తుంది. గుండె సంబంధిత సమస్యలతో పాటుగా షుగరు.. కొలెస్ట్రాల్ తో బాధపడుతున్న వారికి ఉపశమనం ఇస్తుంది. మునగ ఆకు పొడిని వాడడం వల్ల చర్మంపై ముడతలు తగ్గిపోతాయి. దీంతో యవ్వనంగా కనిపి స్తారు. మునగాకుల పొడిలో కాస్త రోజ్ వాటర్ కలిపి నల్లని మచ్చలు, మొటిమలు ఉన్న చోట రాసి ఆ తరువాత తరువాత కడిగేయాలి. ఇలా చేస్తుంటే ఆయా సమస్యలు తగ్గుతాయి. మునగాకుల్లో పోషకాలు మెండుగా ఉంటాయి. అందువల్ల ఈ పొడిని రోజూ తీసుకుంటే రోగ నిరోధక శక్తి పెరుగు తుంది. ముఖ్యంగా సీజనల్ వ్యాధుల నుంచి బయట పడవచ్చు. దగ్గు, జలుబు నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. మునగాకుల్లో మెగ్నిషియం, ఐరన్ సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల రక్తం తయారవుతుంది. రక్తహీనత నుంచి బయట పడవచ్చు. మునగాకుల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణశక్తిని పెంచుతుంది. జీర్ణవ్యవస్థను శుభ్రం చేస్తుంది. దీంతో గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అధ్యయనాల్లో మునగ పొడి డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ఎక్కువగా తగ్గించింది. మునగపొడిలో ఎక్కువగా విటమిన్స్, ఫ్లేవనాయిడ్స్, ఆల్కలాయిడ్స్, ఇతర ముఖ్య బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా డయాబెటిస్, ఇన్సులిన్ నిరోధకత, నాన్ ఆల్కహాలిక్ లివర్ డిసీజ్, క్యాన్సర్, ఇన్ఫ్లమేషన్ వంటి సమస్యల్ని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. ఈ పొడితో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గిపోతాయి. బీపీ అదుపు లోకి వస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. చిన్నారులకు సైతం మునగా కు పొడిని ఇవ్వవచ్చు. మునగాకు పొడిని తినడం కూడా కష్టంగా ఉంటే దాన్ని ఏదైనా ఇతర పదా ర్థంతో కలిపి తినవచ్చు. లేదా రోజూ అన్నంలో మొదటి ముద్దలో తినవచ్చు. చిన్నారులకు పావు టీస్పూన్ మోతాదులో ఈ పొడిని ఇవ్వవచ్చు. పరిమితి మేరకు వినియోగిస్తే మునగాకు తో ఎన్నోఆరోగ్య పరమైన ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## హోటల్ రుచిని మించే వేరుశెనగ చట్నీ రహస్యం ఇదే!




మన ఇళ్లలో ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అనగానే గుర్తొచ్చేవి వేడివేడి ఇడ్లీలు, కరకరలాడే దోశెలు. వీటికి అసలైన రుచిని, ప్రాణాన్ని ఇచ్చేది పక్కనే ఉండే చట్నీ. రోజూ అవే కొబ్బరి చట్నీ, టమోటా చట్నీ చేసి చేసి మీకూ, తినేవాళ్లకూ బోర్ కొట్టిందా? ముఖ్యంగా పిల్లలు, పెద్దలు ఎంతో ఇష్టంగా తినే వేరుశెనగ చట్నీని మీరు ఎప్పుడూ ఒకేలా చేస్తున్నారా? అయితే ఆ పాత పద్ధతికి కొంచెం విరామం ఇచ్చి చిన్న మార్పులతో వేరుశెనగ చట్నీని ఒక్కసారి చేసి చూడండి. దాని ఘుమఘుమలాడే వాసనకే ఇంట్లో అందరూ డైనింగ్ టేబుల్ దగ్గర హాజరవుతారు. ఇక రుచి చూశాక మామూలుగా రెండు ఇడ్లీలు తినేవాళ్లు కూడా మరో రెండు అడగక మానరు. ఈ అద్భుతమైన వేరుశెనగ చట్నీ ఎలా తయారుచేసుకోవాలో ఇక్కడ చూడండి.

కావలసిన పదార్థాలు పచ్చి వేరుశెనగపప్పు – 2 టేబుల్ స్పూన్లు పండు టమోటా – 1 వెల్లుల్లి రెబ్బలు – 4-5 తాజా కరివేపాకు – ఒక రెమ్మ కొత్తిమీర – చిన్న కట్ట ఎండు మిరపకాయలు – 2 ఉప్పు – రుచికి సరిపడా నూనె – 2 టీస్పూన్లు ఆవాలు – అర టీస్పూన్ మినపప్పు – అర టీస్పూన్ కరివేపాకు – ఒక రెమ్మ ఎండు మిరపకాయ – 1 తయారీ విధానం –ముందుగా స్టవ్ మీద బాండీ పెట్టి అందులో రెండు టీస్పూన్ల నూనె వేయండి. నూనె కొద్దిగా వేడెక్కగానే మంటను



తగ్గించి వేరుశెనగపప్పు వేసి దోరగా, కమ్మటి సువాసన వచ్చేంత వరకు వేయించుకోవాలి. పప్పు మాడిపోకుండా జాగ్రత్తగా కలుపుతూ ఉండండి.

తయారీ విధానం –ముందుగా స్టవ్ మీద బాండీ పెట్టి అందులో రెండు టీస్పూన్ల నూనె వేయండి. నూనె కొద్దిగా వేడెక్కగానే మంటను తగ్గించి వేరుశెనగపప్పు వేసి దోరగా, కమ్మటి సువాసన వచ్చేంత వరకు వేయించుకోవాలి. పప్పు మాడిపోకుండా జాగ్రత్తగా కలుపుతూ ఉండండి.

వేరుశెనగపప్పు చక్కగా వేగాక, అందులోనే తరిగిన టమోటా ముక్కలు, వెల్లుల్లి రెబ్బలు వేసి టమోటా మెత్తబడే వరకు బాగా మగ్గనివ్వండి. వెల్లుల్లి పచ్చి వాసన పోయి, మంచి సువాసన రావడం మొదలవుతుంది. –ఇప్పుడు కరివేపాకు, శుభ్రం చేసిన కొత్తిమీర, ఎండు మిరపకాయలు కూడా వేసి ఒక్క నిమిషం పాటు వేయించి పొయ్యి ఆపేయండి. ఈ మిశ్రమాన్ని పూర్తిగా చల్లారనివ్వాలి. వేడిగా ఉన్నప్పుడు రుబ్బితే చట్నీ రుచి మారిపోతుంది.

## కమ్మని నెయ్యి వాసనతో..వెన్నలా కరిగిపోయే పూర్ణం బూరెలు



కావలసిన పదార్థాలు పచ్చి శనగపప్పు– 1 కప్పు బెల్లం తురుము – 1 కప్పు పచ్చి కొబ్బరి తురుము – అర కప్పు యాలకుల పొడి – అర టీస్పూన్ నెయ్యి – 1 టేబుల్ స్పూన్ నీళ్లు – 2 కప్పులు రేషన్ బియ్యం (దోశ బియ్యం) – 1 కప్పు మినపప్పు – అర కప్పు ఉప్పు – చిటికెడు పంచదార – 1 టీస్పూన్ నూనె లేదా నెయ్యి – సరిపడినంత.

తయారీ విధానం –ముందుగా పచ్చి శనగపప్పును శుభ్రంగా కడిగి, ఒక గంటపాటు నానబెట్టాలి. –బియ్యం, మినపప్పును వేర్వేరుగా కడిగి, కనీసం 4-5 గంటల పాటు నానబెట్టాలి. –తర్వాత కుక్కర్ లో నానిన పచ్చిశెనగపప్పు, 2 కప్పుల నీళ్లు పోసి 3-4 విజిల్స్ వచ్చేవరకు మెత్తగా ఉడికించాలి. చేత్తో నొక్కితే మెత్తగా అయ్యేలా ఉండాలి. కుక్కర్ లో నీళ్లు ఎక్కువగా ఉంటే, వాటిని వంపేసి పప్పును మాత్రం తీసుకోవాలి. –ఇప్పుడు ఒక మందపాటి గిన్నెలో బెల్లం తురుము, రెండు టేబుల్ స్పూన్ల నీళ్లు పోసి తక్కువ మంట మీద కరిగించాలి. బెల్లం పూర్తిగా కరిగాక, దానిని వడకట్టుకోవాలి. –ఇప్పుడు వడకట్టిన బెల్లం పాకాన్ని మళ్లీ పొయ్యి మీద పెట్టి అందులో ఉడికించి పెట్టుకున్న శనగపప్పు ముద్దను వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని గరిటెతో మెదుపుతూ ఉండాలి. మిశ్రమం గిన్నె అంచుల నుండి విడివడి, ముద్దలా తయారవుతున్నప్పుడు అందులో పచ్చి కొబ్బరి తురుము, యాలకుల పొడి, నెయ్యి వేసి బాగా కలిపి స్టవ్ ఆపేయాలి. –ఈ పూర్ణం మిశ్రమాన్ని ఒక పళ్లెంలోకి తీసుకుని పూర్తిగా చల్లారనివ్వాలి. చల్లారిన తర్వాత ఇది మరింత గట్టిపడుతుంది. ఇప్పుడు చేతికి కొద్దిగా నెయ్యి రాసుకుని మిశ్రమాన్ని చిన్న చిన్న నిమ్మకాయ సైజు ఉండలుగా చేసుకోవాలి. –ఇప్పుడు నానిన బియ్యం,మినపప్పులోని నీళ్లు వంపేసి, గ్రైండర్ లో ముందుగా మినపప్పును వేసి కొద్దికొద్దిగా నీళ్లు చల్లుకుంటూ మెత్తగా, వెన్నలా రుబ్బుకోవాలి. తర్వాత బియ్యాన్ని కూడా వేసి దోశ పిండి కంటే కొంచెం గట్టిగా, జారేలా రుబ్బుకోవాలి. –రుబ్బిన రెండు పిండిలను ఒక గిన్నెలో వేసి, చిటికెడు ఉప్పు, ఒక టీస్పూన్ పంచదార వేసి బాగా కలపాలి. పిండి మరీ పలచగా ఉండకూడదు, మరీ గట్టిగా ఉండకూడదు. పూర్ణం ఉండకు పిండి బాగా పట్టేలా ఉండాలి. ఈ పిండిని కనీసం 2-3 గంటలు నాననిస్తే బూరెలు మృదువుగా వస్తాయి. –ఇప్పుడు ఒక బాండీలో నూనె పోసి మీడియం మంట మీద వేడిచేయాలి. నూనె మరీ ఎక్కువగా కాగకూడదు. –ముందుగా సిద్ధం చేసుకున్న పూర్ణం ఉండలను ఒక్కొక్కటిగా తీసుకుని రెడీ చేసుకున్న పిండిలో పూర్తిగా మునిగేలా ముంచి వేడెక్కిన నూనెలో వదలాలి. – ఒక నిమిషం తర్వాత, గరిటెతో మెల్లగా తిప్పుతూ అన్ని వైపులా బంగారు గోధుమ రంగు వచ్చేవరకు వేయించాలి. –వేగిన బూరెలను నూనె నుండి తీసి టిష్యూ పేపర్ పై వేస్తే అదనపు నూనె పీల్చుకుంటుంది. అంతే పూర్ణం బూరెలు రెడీ.

## అన్నం, పెరుగన్నం, పరాటా.. దేనికైనా అదుర్స్ అనిపించే ఉల్లిపాయ ఊరగాయ



ఉల్లిపాయ ఊరగాయ తయారీకి కావలసిన పదార్థాలు సాంబారు ఉల్లిపాయలు– 500 గ్రాములు ఆవాల నూనె – 1 కప్పు ఆవాలు – 2 చెంచాలు మెంతులు – 1 చెంచా సోంపు గింజలు – 2 చెంచాలు పసుపు పొడి – 1 చెంచా ఎర్ర కారం – 2 చెంచాలు ఉప్పు – రుచికి సరిపడా వెనిగర్ – 2 చెంచాలు నిమ్మరసం – 2 చెంచాలు తయారీ విధానం

–ముందుగా ఉల్లిపాయల పొట్టు తీసి శుభ్రంగా కడగాలి. ఉల్లిపాయలు మరీ చిన్నగా ఉంటే అలాగే ఉంచేయండి, కొంచెం పెద్దగా ఉంటే సగానికి కోయండి. ఇప్పుడు వాటిపై చుక్క నీరు కూడా లేకుండా శుభ్రమైన గుడ్డతో పూర్తిగా ఆరబెట్టాలి.

–ఇప్పుడు ఒక చిన్న బాండీలో ఆవాలు, మెంతులు, సోంపు వేసి చిటపటలాడుతూ మంచి సువాసన వచ్చే వరకు సన్నని సెగ మీద వేయించుకోవాలి. ఆ తర్వాత వాటిని పూర్తిగా చల్లారనిచ్చి, మిక్సీలో బరకగా పొడి చేసుకోవాలి. –ఇప్పుడు మరో బాండీలో ఆవాల నూనె పోసి పచ్చి వాసన పోయే దాకా వేడి చేశాక గ్యాస్ ఆపి, నూనెను గోరువెచ్చగా అయ్యేంత వరకు చల్లారనివ్వాలి. –ఇప్పుడు పొడిగా ఆరబెట్టుకున్న ఉల్లిపాయలను ఒక పెద్ద గిన్నెలోకి తీసుకోండి. వాటిపై మనం సిద్ధం చేసుకున్న మసాలా పొడి, పసుపు, కారం, రుచికి సరిపడా ఉప్పు చల్లండి. వెనిగర్, నిమ్మరసం కూడా వేసి, ప్రతి ఉల్లిపాయ ముక్కకు మసాలా పట్టేలా బాగా కలపండి. – చివరగా గోరువెచ్చగా ఉన్న ఆవాల నూనెను ఉల్లిపాయ మిశ్రమంలో పోసి మరోసారి బాగా కలపండి. – ఇప్పుడు శుభ్రమైన, పొడి గాజు సీసాలో ఈ ఊరగాయను నింపండి. ఉల్లిపాయలు పూర్తిగా నూనెలో మునిగి ఉండేలా చూసుకోండి. –ఈ సీసాను రెండు లేదా మూడు రోజుల పాటు మంచి ఎండలో ఉంచాలి. ఇలా చేయడం వల్ల ఉల్లిపాయ ముక్కలు మెత్తబడి, మసాలాల రుచులన్నీ చక్కగా పీల్చుకుని ఊరగాయ అద్భుతంగా తయారవుతుంది. అంతే నోరూరించే, ఘుమఘుమలాడే ఉల్లిపాయ ఊరగాయ రెడీ.

## కరివేపాకు పొంగల్..



కావలసిన పదార్థాలు బియ్యం – 1 కప్పు పెసరపప్పు – అర కప్పు నీళ్లు – నాలుగున్నర కప్పులు ఉప్పు – రుచికి సరిపడా పసుపు – పావు టీస్పూన్ తాజా కరివేపాకు – 2 కప్పులు మిరియాలు – 1 టీస్పూన్ జీలకర్ర – 1 టీస్పూన్ పచ్చిమిర్చి – 2 చింతపండు – చిన్న నిమ్మకాయంత నెయ్యి లేదా నూనె – 1 టీస్పూన్ నెయ్యి – 2 టేబుల్ స్పూన్లు ఆవాలు – అర టీస్పూన్ జీలకర్ర – అర టీస్పూన్ మిరియాలు – అర టీస్పూన్ ఇంగువ – చిటికెడు జీడిపప్పు – 10-12 అల్లం తురుము – 1 అంగుళం ముక్క

తయారీ విధానం –ముందుగా బియ్యం, పెసరపప్పును శుభ్రంగా కడిగి కనీసం 20-30 నిమిషాల పాటు నానబెట్టాలి. –ఇప్పుడు స్టవ్ మీద ఒక పాన్ పెట్టి అందులో టీస్పూన్ నెయ్యి వేసి వేడి చేశాక మిరియాలు, జీలకర్ర వేసి అవి చిటపటలాడే వరకు తక్కువ మంట మీద వేయించాలి. –ఇప్పుడు అందులో బాగా కడిగి ఆరబెట్టిన కరివేపాకు, పచ్చిమిర్చి వేయాలి. కరివేపాకులోని తేమ పోయి, కొద్దిగా కరకరలాడే వరకు 2-3 నిమిషాల పాటు వేయించి స్టవ్ ఆపేసి ఈ మిశ్రమాన్ని చల్లారనివ్వాలి. –ఇప్పుడు మిక్సీ గిన్నెలో దీనికి చింతపండు, కొద్దిగా ఉప్పు, అవసరమైతే రెండు టేబుల్ స్పూన్ల నీళ్లు కలిపి మెత్తని పేస్ట్ లా గ్రైండ్ చేసుకోవాలి. –ఇప్పుడు ప్రెషర్ కుక్కర్ లో నానబెట్టిన బియ్యం, పెసరపప్పు,నాలుగున్నర కప్పుల నీళ్లు, పసుపు, రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపి మూత పెట్టి మీడియం మంట మీద 4-5 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. –ఆవిరి పూర్తిగా పోయిన తర్వాత మూత తీయాలి. పొంగల్ మెత్తగా, జారుడుగా ఉండాలి. అవసరమైతే కొద్దిగా వేడి నీళ్లు కలిపి సర్దుబాటు చేసుకోవచ్చు. –ఉడికిన పొంగల్ లో మనం ముందుగా సిద్ధం చేసుకున్న కరివేపాకు పేస్ట్ ను వేసి ఉండలు లేకుండా బాగా కలపాలి. ఈ దశలో పొంగల్ ముదురు ఆకుపచ్చ రంగులోకి మారుతుంది. –ఇప్పుడు ఒక చిన్న పాన్ లో 2 టేబుల్ స్పూన్ల నెయ్యి వేసి వేడి చేయాలి. నెయ్యి కరిగాక, ఆవాలు, జీలకర్ర వేసి చిటపటలాడనివ్వాలి. ఇప్పుడు జీడిపప్పు వేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి. ఆ తర్వాత దంచిన మిరియాలు, అల్లం తురుము, ఇంగువ వేసి ఒక నిమిషం పాటు వేయించాలి. –రెడీ అయిన తాలింపుని పొంగల్ లో వేసి కలిపి మూత పెట్టి ఒక రెండు నిమిషాల పాటు దమ్మవనివ్వాలి. దీనివల్ల నెయ్యి, తాలింపు సువాసనలు పొంగల్ కు బాగా పడతాయి. –అంతే ఘుమఘుమలాడే, ఆరోగ్యకరమైన కరివేపాకు పొంగల్ రెడీ. కొబ్బరి పచ్చడితో కరివేపాకు పొంగల్ తింటుంటే ఆ అనుభూతి మాటల్లో వర్ణించలేరు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma